Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 332 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 08 మే 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# ఆపరేషన్ సిందూర్

## తాజా పరిణామాల నేపథ్యంలో సిఎం సమీక్ష

అమరావతి:ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాలు, సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజధాని అమరావతిలో సమీక్ష నిర్వహించారు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్, వైద్య ఆరోగ్య, పర్యాటక, దేవదాయ, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇక, ఆన్ లైన్ విధానంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నావీ, ఎయిర్ పోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు రివ్యూకు హాజరయ్యారు.

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, సన్నద్ధతపై చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ, పరిస్థితులపై ప్రజలకు అవగాహణ కల్పించడం పై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ కుంభకోణం

### ధాత్రి మధుకు 21వరకు కోర్టు రిమాండ్

**విజయవాడ:** వైకాపా ప్రభుత్వ హయాం లో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్‌సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ అలియాస్ ధాత్రి మధుకు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నేడు కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు- రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమి-టె-డ్‌కు మధుసూదన్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని, హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లు-గా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది. వారిని పోలీసులు విచారించగా తాము జవాబు పత్రాలను కనీసం తెరిచి చూడలేదని, క్యామ్‌సైన్ యాజమాన్యం చెప్పిన మార్కులు మాత్రమే వాటిపై నమోదు చేశామని వెల్లడించారు.

# కోర్టు మాట వినకపోతే జైలుకెళ్లండి

**ఏపీ హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా 2013 డిసెంబర్ 6, 2014 జనవరి 8వ తేదీల్లో గుంటూరు జిల్లాలోని అడవితక్కెళ్లపాడు గ్రామంలో గుడిసెలు కూల్చివేసిన కేసులో కోర్టు ధిక్కరణ కేసు ఎదుర్కొంటున్న ప్రస్తుత డిప్యూటీ కలెక్టర్ తాతా మోహన్‌రావుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.**

**తహసీల్దార్‌గా పని చేయడానికి అంగీకరించకపోతే శిక్ష తప్పదు**

**డిప్యూటీ కలెక్టర్ తాతా మోహన్‌రావుపై సుప్రీంకోర్టు ఆగ్రహం**

**గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులో పేదల గుడిసెలు కూల్చేసిన కేసు..**



దిల్లీ: ఏపీ హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా 2013 డిసెంబర్ 6, 2014 జనవరి 8వ తేదీల్లో గుంటూరు జిల్లాలోని అడవితక్కెళ్లపాడు గ్రామంలో గుడిసెలు కూల్చివేసిన కేసులో కోర్టు ధిక్కరణ కేసు ఎదుర్కొంటున్న ప్రస్తుత డిప్యూటీ కలెక్టర్ తాతా మోహన్‌రావుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు విధించిన రెండు నెలల జైలు శిక్షకు బదులు స్థాయి తగ్గించుకుని తహసీల్దార్‌గా పని చేయడానికి అండర్‌టేకింగ్ ఇవ్వాలని ధర్మాసనం చేసిన సూచనకు మొగ్గు చూపకపోవడం పట్ల జస్టిస్ బి.ఆర్.గవాయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మోహన్‌రావు దాఖలు చేసిన ఎస్ఎల్‌పీపై మంగళవారం జస్టిస్ ఏజీ మసీహ్‌తో కలిసి విచారించిన ఆయన.. పిటిషనర్ తమ మాట వినకపోతే శిక్షించకుండా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. 'తహసీల్దార్ స్థాయిలో పని చేయడానికి అంగీకరిస్తూ అండర్‌టేకింగ్ లెటర్ సమర్పించాలన్న కోర్టు సూచనను పరిగణనలోకి తీసుకోకపోవడం.. కోర్టు ఉత్తర్వుల పట్ల ఆయన వైఖరిని స్పష్టం చేస్తోంది. మేం ఆయన కెరీర్‌ను కాపాడాలనుకున్నాం. ఆయన దాన్ని తిరస్కరిస్తే మేమేం చేయలేం. దీన్ని బట్టి ఇదివరకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల విషయంలో ఆయన ఎలా వ్యవహరించి ఉంటారో స్పష్టమవుతోంది' అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. 80 మంది పోలీసులతో వెళ్లి ఇళ్లు కూల్చినప్పుడు దేవుడు గుర్తు రాలేదా?

కోర్టుకు హాజరైన పిటిషనర్ తన విషయంలో ఉదారత చూపాలని ధర్మాసనానికి విన్నవించారు. అందుకు జస్టిస్ గవాయ్ స్పందిస్తూ 'మీరు 80 మంది పోలీసులను తీసుకెళ్లి ఇళ్లను కూల్చినప్పుడు దేవుడు గుర్తుకురాలేదా? ఇప్పటికైనా మీ పిల్లల గురించి ఆలోచించుకోండి. జైలుకెళ్లకుండా మిమ్మల్ని రక్షించడానికి ప్రయత్నిస్తున్నాం. ఒకవేళ వెళ్లాలనుకుంటే వెళ్లి రెండు నెలలు అక్కడ ఉండండి. అప్పుడు మీ ఉద్యోగం కూడా పోతుంది. మీరు ఒక అడుగు తగ్గి (తహసీల్దార్ పోస్టులో) పనిచేయడానికి సిద్ధమైతే చెప్పండి. ఇదే మీకిస్తున్న చివరి అవకాశం. ఇందులో శిక్ష నుంచి తప్పించుకోలేరు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకూ గుడిసెల జోలికి వెళ్లొద్దని హైకోర్టు చెప్పాక కూడా ఇలా చేయడం ఏ మాత్రం సమంజసం కాదు. ఎంతటివారయినా చట్టం కంటే గొప్ప కాదు. హైకోర్టు ఉత్తర్వుల పట్ల ఇలా ధిక్కారపూర్వకంగా వ్యవహరించినందుకు మిమ్మల్ని శిక్షించకుండా వదిలిపెట్టం' అని జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారుమొండిగా వ్యవహరిస్తే.. మళ్లీ ఉద్యోగంలోకి రానివ్వం

'మేం ఆయన్ను జైలుకు పంపాలనుకోవడం లేదు, ఒకవేళ ఆయన ఇలాగే మొండిగా ఉంటే మేమేం చేయలేం.. మా సూచనపై పిటిషనర్‌కు నచ్చజెప్పడానికి సీనియర్ న్యాయవాది దేవాశిష్ భరూకాకు పది నిమిషాల సమయం ఇస్తున్నాం' అంటూ గవాయ్ విచారణను పది నిమిషాలు వాయిదా వేశారు. విచారణ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా కోర్టు సూచనను పిటిషనర్ అంగీకరించకపోవడం పట్ల జస్టిస్ గవాయ్ మండిపడ్డారు. 'ఇకపై ఆయనకు ఉద్యోగమిచ్చే సాహసం చేయకుండా మేం కఠినమైన అబ్జర్వేషన్లు పాస్ చేస్తాం. ప్రొటోకాల్ డైరెక్టర్‌గా పని చేస్తున్నందుకు తాను ప్రభుత్వానికి దగ్గరగా ఉన్నాననుకుంటున్నారేమో! మేం ఇంత కఠినంగా ఇదివరకెప్పుడూ లేం. ఆయన తలబిరుసుతనం చాలా చెబుతోంది. ఇలాగే మొండిగా ఉంటే మేం ఆయన్ను డిస్మిస్ చేయడమే కాకుండా భవిష్యత్తులో ఎప్పుడూ మళ్లీ ఉద్యోగంలో చేర్చుకోకుండా చూస్తాం. ఆయన గుడిసెలు కూలగొట్టి అందులో ఉన్నవారిని బయటికెళ్లగొట్టారు. మేం కూడా అలాగే ఉండాలనుకోవడం లేదు. మా సూచనను అంగీకరించకపోతే జైలుకు వెళ్లమనండి' అని స్పష్టం చేశారు. కోర్టు సూచనపై ఆలోచించుకోవడానికి మరికొంత సమయం ఇవ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరడంతో విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.గుంటూరు జిల్లా సుమ్మరపేటకు సమీపంలోని అడవితక్కెళ్లపాడుకు చెందిన గ్రామస్థులు కొందరు తమ ఆధీనంలో ఉన్న స్థలాలకు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని కోరుతూ 2013లో రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇళ్లు ఖాళీ చేయించడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని, తమ విజ్ఞప్తులను పరిశీలించేలా వారికి ఉత్తర్వులు జారీ చేయాలని తర్వాత హైకోర్టును ఆశ్రయించారు. వారి దరఖాస్తులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని.. ఆ స్థలాల్లో వారు నివసిస్తుంటే తహసీల్దార్‌తోపాటు, ఇతర అధికారులెవ్వరూ జోక్యం చేసుకోవద్దని 2013 సెప్టెంబర్ 13న ఏకసభ్య ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. తర్వాత గుంటూరు టౌన్ మొబైల్ లాండ్రీ యూనియన్ కూడా ఇలాంటి అంశంపైనే హైకోర్టును ఆశ్రయించింది. వారి ఆధీనంలోని స్థలాల్లో ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు కూడా తహసీల్దార్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని 2013 డిసెంబర్ 11న కోర్టు మరో ఉత్తర్వు ఇచ్చింది.

ఇళ్ల పట్టాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకొనే వరకూ కొత్తగా అక్కడ నిర్మాణాలు చేపట్టవద్దని పిటిషనర్లను, ఇప్పటికే అందులో ఉన్నవాటిని తొలగించేందుకు ప్రయత్నించొద్దని అప్పటి తహసీల్దార్ మోహన్‌రావును ఆదేశించింది.కోర్టు ఇంత చెప్పినా తహసీల్దార్ 2013 డిసెంబర్ 6, 2014 జనవరి 8వ తేదీల్లో ఆ స్థలాల్లో ఉన్న గుడిసెలను తొలగించారు. జనవరి 8న అక్కడ 88 మంది పోలీసులను కూడా మోహరించారు.




## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి

కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ




## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి

పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం






హైదరాబాద్‌లో

# విజయవంతంగా మాక్ డ్రిల్

## సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం

**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్.. పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు దిగింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పోలీసు, ఫైర్, విద్యుత్తు, ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది మాక్‌డ్రిల్స్‌లో పాల్గొన్నాయి.**

హైదరాబాద్: పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## ఆపరేషన్‌సిందూర్.. బలగాలకు పవన్ సెల్యూట్




మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట

సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు

పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్




## ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం

ఎక్స్‌లో వీడియో షేర్ చేసిన మంత్రి

## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

అమరావతి: మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో–ఆర్డినేటర్లకు పార్లమెంటు–నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో–ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు–పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు–లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ– అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో–ఆర్డినేటర్లకు పార్లమెంటు– నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో–ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు– పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు–లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ–లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు– కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారిం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు– మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

## పాక్‌పై ఆపరేషన్ సింధూర్

### ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు– మురిడ్కేలోని లష్కరే–ఎ–తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు– సమాచారం.

## ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం

అమరావతి: పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు–, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్

'భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన దాడులు మన మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. భారత్ కేవలం ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో పాక్ ఈ సమస్యను మరింత జటిలం చేయక పోవచ్చున్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనడడం అమెరికా, చైనాలో వృద్ధి నెమ్మదించడం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటివి మన మార్కెట్లకు పాజిటివ్ అంశాలుగా మారాయి. ఈ కారణంగానే భారత్– పాక్ ఉద్రిక్తతలు పెద్దగా ప్రభావం చూపలేదు. ఆరంభంలో ఓ నష్టాలు చవిచూసినప్పటికీ.. తర్వాత స్వల్ప శ్రేణిలో కదలాడిన చివరికి లాభాల్లో ముగిశాయి.

పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడిందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 79,948.80 పాయింట్ల వద్దనష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,844.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 105.71 పాయింట్ల నష్టంతో 80,746.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 34 పాయింట్ల లాభంతో 24,414.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐటీ–సీ, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,383 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ఆపరేషన్ సిందూర్..బలగాలకు పవన్ సెల్యూట్



హైదరాబాద్: పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిందని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయోన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి

చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం



హైదరాబాద్:'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.

ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు– ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి

రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు– సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు– భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ– సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం




న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు– తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు– అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷–లళైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. –టె–ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా..

అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్–2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50–100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు–.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర

స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50–100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.

మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు– చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ –టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷–లగ్లైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు– ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20–25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు– ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్–రాజౌరి–రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లీలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ– మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు– ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్

ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు– ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లీలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు– బోర్డర్ యాక్షన్ టీ–మ్, స్నైపింగ్ –టె–క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
దినపత్రిక

## సంపాదకీయం

# భారత్ గర్జన ...

## సింధూరం మెరిసింది..

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు.

సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ - భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు- ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువాలాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు.

హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని

అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# పోలీస్, లేబర్ అధికారులతో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం..!

### కార్మికులు తమ హక్కులు తెలుసుకోవాలి.

### సీనియర్ సివిల్ జడ్జి ఏ .శోభారాణి

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 7 -




: ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి ఆదేశాల మేరకు ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏ.శోభారాణి సీనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం పోలీస్ శాఖ మరియు లేబర్ అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఏ .శోభారాణి మాట్లాడుతూ 20 మందికి మించి ఏదైనా సంస్థలో పనిచేస్తూ ఉంటే కార్మికులు సంఘాన్ని ఏర్పాటు చేసుకుని, కార్మికుల హక్కుల గురించి మాట్లాడే అవకాశం ఉందని తెలిపారు. యాజమాన్య సంస్థలు సరైన కారణాలు చూపకుండా కార్మికులను తొలగించినప్పుడు, వారికి రావాల్సిన వేతనాలు తగ్గినప్పుడు హక్కుగా కోరే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులకు సమస్యలు ఎదురైనప్పుడు మండల న్యాయశాఖ దృష్టికి తీసుకువచ్చి ఉచిత న్యాయం పొందాలన్నారు. ఒకటవ తేదీ పటేల్ సెంటర్ నందు, ఐదవ తేదీ పెన్షన్ ఆఫీస్ , ఆరవ తేదీ జై కిసాన్ పార్క్ మున్సిపల్ కార్యాలయం, కోర్టు ఆవరణంలో , ఏడవ తేదీ లేబర్ ఆఫీస్ నందు కార్మికుల హక్కుల చట్టాలు తదితర వాటిపై బుధవారం సోషల్ వర్కర్ శోభారాణి ప్యారా లీగల్ వాలంటీర్స్ బొల్లెద్దుల చిన్న రాజు కేజియా పరి, హ సన్మియా, దస్తగిరి , యోగా మాస్టర్ లింగన్న గౌడ్ , న్యాయవాది మద్దయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో నందికొట్కూరు , పట్టణ రూరల్ సీఐ లు ప్రవీణ్ కుమార్ రెడ్డి ,టీ.సుబ్రహ్మణ్యం నందికొట్కూర్ ,జూపాడుబంగ్లా ,మిడుతూరు ,బ్రాహ్మణ కోట్కూర్ ఎస్ఐలు చంద్రశేఖర్ ,లక్ష్మీనారాయణ, ఓబ్లేస్, తిరుపాల్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయి:తహసిల్దార్ పురుషోత్తముడు

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ మే 7



కౌలుకు భూములు సాగు రైతులు భూ యజమాని దగ్గర నుంచి కౌలు పత్రం తీసుకొని వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల ద్వారా కౌలు రుణ అర్హత పత్రంని పొందిన వారికి ప్రభుత్వం నుంచి వచ్చే అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పీఎం కిసాన్, పంట నష్ట పరిహారము వంటి సంక్షేమ పథకాలు అందుతాయని తహసిల్దార్ పురుషోత్తముడు తెలిపారు. బుధవారం సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన కౌలు రైతులకు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తహసిల్దార్ పురుషోత్తముడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ సి.బెళగల్ మండలంలోని అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులు మరియు గ్రామ వ్యవసాయ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి భూమిలేని రైతులకు వారు సాగుచేస్తున్నటువంటి భూ యజమాని దగ్గర నుంచి ఖచ్చితంగా కౌలు పత్రం తీసుకొని రెవెన్యూ అధికారుల దగ్గర కౌలు అర్హత కార్డు పొందవలెనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఈరన్న గౌడ్, మరియు ఆయా గ్రామాల వ్యవసాయ సిబ్బంది, వీఆర్వోలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్, లేబర్ అధికారులతో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం..!






### కార్మికులు తమ హక్కులు తెలుసుకోవాలి.

### సీనియర్ సివిల్ జడ్జి ఏ .శోభారాణి

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 7 -

: ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి ఆదేశాల మేరకు ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏ.శోభారాణి సీనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం పోలీస్ శాఖ మరియు లేబర్ అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఏ .శోభారాణి మాట్లాడుతూ 20 మందికి మించి ఏదైనా సంస్థలో పనిచేస్తూ ఉంటే కార్మికులు సంఘాన్ని ఏర్పాటు చేసుకుని, కార్మికుల హక్కుల గురించి మాట్లాడే అవకాశం ఉందని తెలిపారు. యాజమాన్య సంస్థలు సరైన కారణాలు చూపకుండా కార్మికులను తొలగించినప్పుడు, వారికి రావాల్సిన వేతనాలు తగ్గినప్పుడు హక్కుగా కోరే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులకు సమస్యలు ఎదురైనప్పుడు మండల న్యాయశాఖ దృష్టికి తీసుకువచ్చి ఉచిత న్యాయం పొందాలన్నారు. ఒకటవ తేదీ పటేల్ సెంటర్ నందు, ఐదవ తేదీ పెన్షన్ ఆఫీస్ , ఆరవ తేదీ జై కిసాన్ పార్క్ మున్సిపల్ కార్యాలయం, కోర్టు ఆవరణంలో , ఏడవ తేదీ లేబర్ ఆఫీస్ నందు కార్మికుల హక్కుల చట్టాలు తదితర వాటిపై బుధవారం సోషల్ వర్కర్ శోభారాణి ప్యారా లీగల్ వాలంటీర్స్ బొల్లెద్దుల చిన్న రాజు కేజియా పరి, హ సన్మియా, దస్తగిరి , యోగా మాస్టర్ లింగన్న గౌడ్ , న్యాయవాది మద్దయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో నందికొట్కూరు , పట్టణ రూరల్ సీఐ లు ప్రవీణ్ కుమార్ రెడ్డి ,టీ.సుబ్రహ్మణ్యం నందికొట్కూర్ ,జూపాడుబంగ్లా ,మిడుతూరు ,బ్రాహ్మణ కోట్కూర్ ఎస్ఐలు చంద్రశేఖర్ ,లక్ష్మీనారాయణ, ఓబ్లేస్, తిరుపాల్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రెనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50-100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు-.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర

స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.

మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు- చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ -టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷-లగైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు- ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20-25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు- ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్-రాజౌరి-రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ- మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం.

# ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదని నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు.

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, మే 07**



తిరుమలలోని అన్నమయ్య భవనంలో బుధవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇది వరకే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ) కు చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోవడమైనది. ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏ లో ఉన్న టీటీడీకి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయింపునకు టిటిడి బోర్డు ఆమోదం తెల్పడమైనది. అదేవిధంగా తిరుపతి రూరల్ లోని సర్వే నెం.604లోని ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్ లోని సర్వే నెంబర్ 588-ఏ లోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని టిటిడి బోర్డు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో శ్రీ వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు శ్రీమతి వి.ప్రశాంతి రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీ జాస్తి పూర్ణ సాంబశివరావు, శ్రీ నన్నపనేని సదాశివరావు, శ్రీ ఎం.శాంతారామ్, శ్రీమతి టి.జానకీదేవి, శ్రీ జీ.భానుప్రకాష్ రెడ్డి పాల్గొనగా, వర్చువల్ మీటింగ్ లో జ్యోతుల నెహ్రూ, శ్రీ ఎం.ఎస్. రాజు, శ్రీ ఎస్ నరేష్ కుమార్, శ్రీమతి సుచిత్ర ఎల్లా, శ్రీ ఎన్.నర్సిరెడ్డి, శ్రీ ఎ.మునికోటేశ్వర రావు,

శ్రీమతి సుచిత్ర ఎల్లా, శ్రీ ఎన్.నర్సిరెడ్డి, శ్రీ ఎ.మునికోటేశ్వర రావు, దేవాదాయ శాఖ సెక్రటరీ శ్రీ వినయ్ చంద్, కమిషనర్ శ్రీ రామచంద్ర మోహన్ పాల్గొన్నారు.

# బోనస్ సంజీవయ్య గా పూజించిన కార్మికులు.. పబ్బతి



**నిస్వార్ధ ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం.**

**దామోదరం సంజీవయ్య 53 వర్ధంతి వేడుకలు**

**దామోదర్ చిత్రపటానికి పూలమాల వేసిన మాల మహానాడు**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 7 -:**

భారత దేశ రాజకీయ చరిత్రలో దామోదరం సంజీవయ్య ది చెరగని స్థానమని నీతి నిజాయితీకి నిలువుటద్దం నిస్వార్ధ ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని మాల మహానాడు అధ్యక్షుడు పబ్బతి శివ ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక మాల మహానాడు కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ మాట్లాడుతూ మునేయ్య, సుంకులమ్మ దంపతులకు సంజీవయ్య జన్మించాడని ఆయన జీవితం ఎంతోమందికి ఆదర్శప్రాయం అన్నారు . దామోదరం తన రచనల ద్వారా ప్రత్యర్థులకు చురకలు పట్టించేవరని , దేశంలోనే మన ఉమ్మడి రాష్ట్రానికి మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అని కొనియాడారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దాదాపు మూడు దశాబ్దాలు పాటు కొనసాగారని ,

ఎన్నో ఉన్నత పదవులు పొందారన్నారు. కేంద్ర స్థాయిలో కార్మిక మరియు పరిశ్రమల మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 6 లక్షల ఎకరాల భూ పంపిణీకి శ్రీకారం పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగాల్లో ప్రమోషన్లు మరియు రిజర్వేషన్ లకై 1961 లో ఉత్తర్వులు పంపిన నాయకుడు, దేశ ఐక్యతకోసం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యతకోసం ఎంతో కృషి చేసి ఒక సంస్థను ఏర్పాటు చేశారు. బీసీ లకు రాజకీయంగా ప్రోత్సహించిన విధానం కొనియాడ దగినదని, అలాంటి

మహనీయుని వర్ధంతిని

జ్ఞాపకం చేసుకోవడం, మన కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ అధ్యక్షులు నాగన్న, ఉపాధ్యక్షులు విల్సన్, తాలూకా ఉపాధ్య క్షులు రాజు, మాల మహానాడు సీనియర్ నాయ కులు నాగేంద్ర, మాలమహానాడు నాయకులు పరమేష్,పాలమర్రి నాగరాజు, మల్లికార్జున, ఫ్రాంచిస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచండి.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మే 07.**




గంగమ్మ ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ భక్తులతో మాట్లాడి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ల వద్ద భక్తుల మధ్య తోపులాట జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆలయ ఈ.ఓ. జయకుమార్, ఏసీపీ బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు సొసైటీ ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కాన్ఫరెన్స్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు మే 7 బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి నిర్వహించిన సమీక్షలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. నవ్య మరియు ఎమ్మిగనూరు మాస్టర్ వీవర్స్ కళాకారులు మరియు ఇతర అధికారులు హాజరయ్యారుఇంచారు. ?టెక్స్ టైల్ పార్క్ యొక్క ప్రధాన ఉపయోగాలు, ప్రత్యేకతల మరియు నిర్వహణ సదుపాయాలు గురించి అధికారులు వివరించారు. ??యార్న్ సబ్సిడీలు, ??ఎమ్మిగనూరు చేనేత పరిశ్రమ బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య మరియు ఎమ్మిగనూరు మాస్టర్ వీవర్స్ కళాకారులు మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.

# దివ్యాంగుల దరి చేరని కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు... రుణాల ఎంపికలో దివ్యాంగుల 5% వాట ఏది.?

**- రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు.**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





ఎమ్మిగనూరు మే బుధవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో వచ్చిన వివిధ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మొదలైన కార్పొరేషన్ రుణాలు ఎంపికలో దివ్యాంగులను విస్మరించారని, అందుకే ఈ రోజు జిల్లా "ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ" ఎడి రుయిస్ ఫాతిమ మేడం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని, దీనిపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని అమె హామీ ఇచ్చారని తెలిపారు, ముఖ్యంగా గతంలో కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు 2016 - వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం ప్రతి సంక్షేమాభివృద్ధి, సబ్సిడీ, రాయితీ పథకాలలో దివ్యాంగులకున్న 5% రిజర్వేషన్ ను పటిష్టంగా అమలు చేయాలని తగిన సర్క్యులర్ జారీ చేసినప్పటికీ ఈ వివిధ కార్పొరేషన్ ల సబ్సిడీ రుణాల ఎంపికలో స్థానిక మున్సిపల్ మరియు ఎంపిడిఓ కార్యాలయ అలాగే బ్యాంకింగ్ అధికారులు దివ్యాంగుల రిజర్వేషన్లను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇక్కడ రాజకీయ పార్టీల కనుసన్నల్లో ఈ అధికారులు మెలుగుతూ దివ్యాంగుల సంక్షేమ సాధికారతను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కావున ఇకనైనా ఈ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన వ్యక్తం చేస్తామని, కోర్టు ను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిఈఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదోని కమతం వెంకటేశ్, నందికోట్కూర్ కన్వీనర్ చంద్ర, కార్యకర్తలు చెన్నయ్య, కేషన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన, జనసేన పార్టీ ఇన్చార్జ్ బి లక్ష్మన్న.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



మంత్రాలయం మే 7 బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ గారిని కౌతాళం మండలం,కౌతాళం టౌన్ లో ఆయన స్వగృహంలో కలిసిన మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జగ్గాపురం చిన్న ఈరన్న. బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించిన జనసేన పార్టీ మంత్రాల నియోజకవర్గం ఇంచార్జ్ బి లక్ష్మన్న, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జగ్గాపురం చిన్న ఈరన్న. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గా రామకృష్ణ నియమితమైన%శీ%దులకు బి లక్ష్మన్న, జగ్గాపురం చిన్న ఈరన్న ఇద్దరు కలిసి హర్షం వ్యక్తం చేశారు. అలాగే బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గురించి మరియు టిడిపి జనసేన బిజెపి పార్టీల గురించి చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు అసెంబ్లీ ఎన్నికల నాటి కి జనసేన పార్టీ,బిజెపి పార్టీ,తెలుగుదేశం పార్టీ లను బలోపేతం చేసి ఎన్డీఏ కూటమి జెండాలను ఎగరవేస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న మాట్లాడుతూ అక్కమ్మ తోట రామకృష్ణ గారు తనకు చాలా సంవత్సరాలుగా తెలుసునని, ని గర్వి, నిరాడంబరుడు, సాత్వికుడు,ప్రతి వారిని అన్నా అంటూ సంబోధిస్తూ అందరిని కలుపుకుపోయే వ్యక్తి అని

లక్ష్మన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడే సిఐటి జెండా ఆవిష్కరణ 139వ మే డే

**ఎమ్మిగనూరు మే 7 విద్యుత్తు రంగంలో సంస్కరణలకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి అంజి బాబు యు ఈ ఈ యు ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే సిఐటి జెండా ఆవిష్కరణ 139వ మే డే**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు మే 7 బుధవారం విద్యుత్తు డి ఈ కార్యాలయం ముందు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు రమేష్ అధ్యక్షతన సిఐటి జెండా ఎండి అంజి బాబు గారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా భారత దేశంలో కీలక రంగమైన విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ టిడిపి వైసిపి బిజెపి పాలక పార్టీలు ఈ రంగాన్ని ముక్కలు ముక్కలుగా చేసి పెట్టుబడుదారులకు ఊడిగం చేయడానికి పనిచేస్తున్నారు లాభాల్లో ఉన్న ఈ రంగాన్ని ఆదానే కంపెనీతో ఒప్పందాలు చేసుకొని యూనిట్ రేట్లు విపరీతంగా పెంచి ప్రజలపై కోట్లాది రూపాయలు వారాలు మోపి వసూలు చేస్తున్నారని దీనివల్ల విద్యుత్తు రంగంలో అనేక లోటు పాట్లు ఉన్నప్పటికీ పాలక పార్టీలు పెట్టుబడిదారులతో కుమ్మక్క అవుతున్నారని అందువల్ల విద్యుత్తు రంగాన్ని ప్రజలు కార్మికులు కాపాడుకోవాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు ఈ మధ్యకాలంలో అమెరికాలో సఖి ఒప్పందంతో అవినీతి బండారం బయటపడిందని దీనివల్ల విద్యుత్తు రంగంలో స్మార్ట్ మీటర్లు కార్మికులు ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నదని తెలిపారు భవిష్యత్తులో సఖి ఒప్పందం వల్ల రెగ్యులర్ కార్మికులపై కాంట్రాక్టు కార్మికులపై పని ఒత్తిడి పెంచి రోజుకు 10:00 నుండి 12 గంటల వరకు పని వేళలు పెంచి ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు కేంద్ర ప్రభుత్వం కార్మికులు 1926 సంవత్సరంలో సాధించుకున్న చట్టాలను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ చట్టాలుగా మార్చి కార్మికులను ఉద్యోగులను బానిసలుగా చేస్తున్నారని అందువల్ల మే 20న దేశవ్యాప్త సమ్మెను విద్యుత్తు రంగంలో అన్ని సెక్షన్లలో ఉన్న కార్మికులు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు పి గోవిందు కార్యదర్శి బి రాముడు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ మరియు కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ కరె అన్న ప్రవీణ్ భీమేషు జావీద్ పోతప్ప పి రాజు ఎం అబ్దుల్లా యూ రమేష్ పోతప్ప దేవేందర్ రెడ్డి నాగరాజు కాంటాక్ట్ వర్కర్స్ మరియు రీడింగ్ వర్కర్స్ పాల్గొన్నారు

# రేపు శ్రీ సిటీలో ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్ కు శంకుస్థాపన చేయనున్న రాష్ట్ర విద్యాశాఖ ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్,

**శ్రీ సిటీ, ఉత్తేజిత ప్రతినిధి,మే07.**




**శ్రీసిటీలో ప్రారంభించనున్న ఎల్ జీ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

ప్రపంచ ఎలక్ట్రానిక్ రంగంలో దిగ్గజమైన ఎల్ జి కంపెనీ రేపు సుమారు 5 వేల కోట్ల రూపాయల పైబడిన పెట్టుబడితో దేశంలో తన మూడవ యూనిట్ ను శ్రీ సిటీలో ఏర్పాటు చేయనున్న సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మరియు ఆర్ టి జి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు రేపు భూమి పూజ చేయనున్నారు. ఎల్జీ కంపెనీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర ఎలక్ట్రానిక్ ఐటి విద్యాశాఖ మంత్రి మంత్రి లోకేష్ వస్తుండడంతో నేడు ముందస్తు ఏర్పాట్లను శ్రీ సిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, ఎల్జీ కంపెనీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్.

# ఒకప్పుడు అన్నా క్యాంటీన్లో ఐదు రూపాయలకి భోజనం ఎవరు తింటారని. ఒక పెద్ద మనిషి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు మే 7 బుధవారం ఒకప్పుడు అన్న క్యాంటీన్ అన్నం ఎవరు తింటారు అని విమర్శ చేశారు అయితే ఆ విమర్శలు అన్నిటిని తట్టుకొని తెలుగుదేశం ప్రభుత్వం దీటైన సమాధానం చెబుతూ..బుధవారం రోజు అన్నా క్యాంటీన్లునిరుపేదలు కడుపు నింపే అక్షయపాత్రగా మారింది..బయట సామాన్యుడు హోటల్ భోజనం చేయాలంటే ధర 90 రూపాయలు అవుతుంది .. కాబట్టి చిన్న పెద్ద ధనవంతులు పేదలు తేడా లేకుండా ఆకలితో వచ్చిన ప్రతి ఒక్కరికి ఐదు రూపాయలతో అన్న క్యాంటీన్లో నిరుపేదలకు భోజనాన్ని పెట్టి కడుపు నింపుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి భోజన ప్రియుల తరఫున కృతజ్ఞతా తెలియజేస్తున్నాను. పందికోన ఈరన్నతెలుగుదేశం పార్టీ నాయకులు మరియు వాల్మీకి గిడ్డయ్య

# రూ.40 వేల ఖరీదైన ఇంజెక్షన్ ఉచితంగా..

## ఈ ఒక్క డోస్‌తో ప్రాణాలు నిలబడతాయి

మదనపల్లి: గుండెపోటు బాధితుల ప్రాణాలను కాపాడేందుకు టెనెక్టిప్లేస్ సూది మందును ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ ఇంజెక్షన్ ద్వారా చాలా మంది ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. గుండెపోటు వచ్చిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే, ఈ సూది మందు ఇచ్చి ప్రాణాలు కాపాడుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ ఆసుపత్రుల్లో ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ రోజుల్లో గుండె జబ్బు బాధితులు వయస్సుతో సంబంధం లేకుండా పెరుగుతున్నారు. అంతే కాకుండా.. ఎక్కువ మంది చనిపోతున్నారు. సకాలంలో ఆసుపత్రికి తీసుకెళ్లకపోవడం, తీసుకెళ్లినా.. సరైన వైద్యం అందకవడం వల్ల అనర్థాలు జరుగుతున్నాయి. కానీ, టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్‌తో ప్రాణాలు కాపాడుకోవచ్చు. ఇప్పటికీ చాలా మంది ఈ సూది మందుతో ప్రాణాప్రాయ స్థితి నుంచి బయటపడ్డారు. మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఈ ఔషధాన్ని ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.

గుండెపోటుతో చాలా మంది మృత్యువాత పడుతున్నారు. గుండెపోటు చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరికి వస్తోంది. సకాలంలో వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో ఆసుపత్రికి తీసుకుపోతే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది. కానీ, అప్పటి వరకు ప్రాణాలు నిలబెట్టే అత్యంత ఖరీదైన సూది మందును ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఈ, విషయం తెలయక పోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కాపాడుకోలేకపోతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఇప్పటికే పలు సీహెచ్సీలకు తరలించి, స్టాక్ అందుబాటులో ఉంచారు. దీని పేరు టెనెక్టిప్లెస్ ఇంజెక్షన్. దీని ధర 25వేల నుంచి 40 వేల రూపాయలకు వరకు ఉంటుంది. ఇంత ఖరీదైన సూది మందును ప్రభుత్వం గుండె జబ్బు రోగుల కోసం అందుబాటులో ఉంచడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడుకున్నారు. మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే వరకు ఈ సూదిని ఇచ్చి ప్రాణప్రాయ స్థితి నుంచి బయటపడవచ్చు. అందుకోసం గుండెపోటు వచ్చినప్పుడు సకాలంలో కుటుంబ సభ్యులు స్పందించి ఆసుపత్రికి తీసుకురావాలి.



ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఓ వ్యక్తికి ఛాతిలో నొప్పి వచ్చింది. గమనించిన కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిశీలించిన వైద్యులు ఆ వ్యక్తికి ఈసీజీ, 2డీ ఎకో తీశారు. దీంతో గండె జబ్బు వచ్చినట్టు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యుల అనుమతితో టెనెక్టిప్లెస్ సూది మందును ఛాతిలో ఇచ్చారు. ఆయన తేరుకున్నాక.. తిరుపతికి తరలించి మెరుగైన చికిత్స అందించారు. దీంతో ప్రాణాప్రాయ స్థితి నుంచి బయటపడి ప్రాణాలు కాపాడుకున్నారు. గుండెపోటుతో ఎవరైనా సకాలంలో ఆసుపత్రికి వస్తే టెనెక్టిప్లెస్ సూది మందుతో ప్రాణాలు కాపాడొచ్చు. గుండె సమస్య ఉన్నవారికి వైద్యుల సలహా, కుటుంబ సభ్యుల సమ్మతితో ఈ మందును ఇస్తారు. గుండెపోటు బాధితులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఇంత మంచి సేవలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తే.. చాలా మంది ప్రాణాలు కాపాడుకుంటారు కదా..!

# పహల్గాం ఉగ్రదాడి ఎఫెక్ట్.. కరాచీ బేకరిపై దాడి..

విశాఖపట్నం: పహల్గాం ఉగ్రదాడి భారతీయులను తీవ్రంగా కలచి వేసింది. ఈ ఘటనలో సుమారు 26 మంది పర్యాటకులు చనిపోయారు. సామాన్యులు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, ప్రపంచ దేశాలు సైతం ఈ దాడిని ఖండిస్తున్నాయి. ఇక ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. ఇరు దేశాల సరిహద్దుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం.. పాకిస్థానీయులను దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో విశాఖపట్నంలోని కరాచీ బేకరిపై దాడి చేశారు. ఎందుకంటే..

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని కరాచీ నగరం పేరుతో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నంలో ఉన్న కరాచీ బేకరి పేరును మార్చాలని హిందూ జన జాగరణ సమితీ డిమాండ్ చేసింది. అంతేకాక ఈ గ్రూపుకు చెందిన కొందరు కార్యకర్తలు కరాచీ బేకరి వద్ద ప్లకార్డులతో నిరసనలు చేపట్టారు. వాటిలో కరాచీ పేరు తొలగించి భారత్‌ను గౌరవించాలనే నినాదాలు ఉన్నాయి. జాతీయ జెండాలతో జాగరణ సమితి కార్యకర్తలు ఈ నిరసన చేపట్టారు. దాంతో ఆ ప్రాంతంలో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ తర్వాత నిరసనకారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

ఇప్పటివరకూ భారత్-పాక్ మధ్య ఎన్ని విభేదాలున్నా, ఎంత ఉద్రిక్త పరిస్థితులు వచ్చినా సరే.. కరాచీ బేకరి పేరు మార్చాలనే డిమాండ్ మాత్రం ఎక్కడా వినిపించలేదు. కానీ ప్రస్తుతం పహల్గాం దాడి తర్వాత పరిస్థితి మారింది. కరాచీ బేకరి పేరుపై హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసనలు చేపట్టడం సంచలనంగా మారింది. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అయితే నిరసన శాంతియుతంగానే సాగడంతో పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై పరిమితంగా అయినా సరే దాడి చేసేందుకు భారత్ సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులతోనూ సమావేశమ య్యారు. అలానే కార్యదర్శితోనూ భేటీ అయ్యారు. పాకిస్తాన్ పై యుద్ధసన్నద్ధతను వారితో చర్చించారు.

# ఎమ్మెల్యేకు కొద్దిలో తప్పిన ప్రమాదం..

ఆంధ్రప్రదేశ్: ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కొద్దిలో ప్రమాదం తప్పింది. భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం కృష్ణాపురంలో ఎంఎస్ఎంఈ పార్కుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అయితే శంకుస్థాపన సమయంలో అక్కడ ఏర్పాటు చేసిన వేదిక కూలిపోయింది. అదృష్టవశాత్తూ వేదికపై ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఏమీ కాలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్టేజి మీదకు ఒక్కసారిగా ఎక్కువమంది చేరుకోవటంతో ఈ ప్రమాదం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖపట్నంలో ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన సమయంలో అనుకోని ఘటన జరిగింది. భీమిలిలోని పద్మనాభంలో ఎంఎస్ఎంఈ పార్కుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అయితే ఈ శంకుస్థాపన అనంతరం అనుకోని ఘటన చోటు చేసుకుంది. శంకుస్థాపన సభ కోసం ఏర్పాటు చేసిన వేదిక కూలిపోయింది. దీంతో కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. ఈ పరిణామంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి

ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో పాటుగా స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. అయితే శంకుస్థాపన సమయంలో వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో వేదికపై ఉన్నవాళ్లు ఆందోళనకు గురయ్యారు. నేతలందరూ కూడా ఒకేసారి వేదిక ముందుకు రావటంతో ఈ ప్రమాదం జరిగింది. సామర్థ్యానికి మించి వేదికపైకి చేరుకోవటంతో వేదిక కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఎలాంటి గాయాలు కాలేదు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్. గంటా శ్రీనివాసరావు ఉన్నవైపు కాకుండా చివరలో వేదిక కుప్పకూలింది. దీంతో అలర్ట్ అయిన మంత్రి, ఎమ్మెల్యే వెంటనే కిందకు దిగేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కార్యక్రమం పూర్తి చేశారు. అయితే వేదిక మీదకు



ఒక్కసారిగా ఎక్కువ మంది చేరుకోవటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

పద్మనాభం మండలం కృష్ణాపురంలో ఈ ఎంఎస్ఎఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఏర్పాటు కానున్న మొదటి ఎంఎస్ఎంఈ పార్కు ఇదే కావటం విశేషం. మొదటి దశలో 21.72 ఎకరాల్లో 163 ప్లాట్లుగా విభజించారు. మౌలిక సౌకర్యాలకు రూ.12.40 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే వేలాది మంది గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి లభిస్తుందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శంకుస్థాపన పూర్తైన అనంతరం పాండ్రంగి బ్రిడ్జి పనులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు.





# జూన్ 1 నుంచి విమాన సేవలు

ఆంధ్రప్రదేశ్: జూన్ 1వ తేదీన విజయవాడ నుంచి విశాఖకు నూతనంగా విమాన సర్వీసు ప్రారంభం కానుంది. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం విజయవాడ నుంచి విశాఖపట్టణం వెళ్లి, తిరిగి విజయవాడకు చేరుకునే ఈ సర్వీసును ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడపనున్నారు. ఈ విమాన సేవలు సాధారణ ప్రయాణికులతోపాటు వ్యాపార వర్గాల వారికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు.

విశాఖపట్టణాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో విజయవాడ, విశాఖ మధ్య రాకపోకలు ఎక్కువగా సాగుతాయి. కానీ, దూరం ఎక్కువగా ఉండటం వల్ల రోడ్డు మార్గంలో వెళ్లాలంటే చాలా సమయం పడుతోంది. విశాఖ నుంచి నేరుగా విమాన సేవలు అందుబాటులో లేకపోవటంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నుంచి విశాఖపట్టణానికి నూతన విమాన సేవలు అందించేందుకు కేంద్రం పౌర విమానయాన శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాలంటే.. చెన్నై నుంచి వచ్చే ఒకే విమానం అందుబాటులో ఉంది. కానీ, అందులో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలా మంది హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి విశాఖకు చేరుకుంటున్నారు. ఇక నుంచి నేరుగా విశాఖపట్టణానికి వెళ్లేలా విమాన సర్వీసు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జూన్ 1వ తేదీ నుంచి విజయవాడ నుంచి విశాఖకు నూతన విమాన సర్వీసును ప్రారంభించనున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు సోమవారం నాడు ప్రకటించారు. ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ విమానం ఉదయం 7గంటల 15 నిమిషాలకు విజయవాడలో బయలుదేరి, 8 గంటల 25 నిమిషాలకు విశాఖపట్టణం చేరుకుంటుందని తెలిపారు. తిరిగి ఉదయం 8 గంట 45 నిమిషాలు విశాఖపట్టణ నుంచి బయలుదేరి 9 గంటల 45 నిమిషాలకు విజయవాడకు చేరుకుంటుంది.

ఈ నూతన విమాన సర్వీసుతో విజయవాడ నుంచి విశాఖకు వెళ్లే ప్రయాణికులకు సులభతరమైంది. ఇంతకు ముందు చెన్నై నుంచి విశాఖకు వెళ్లే విమాన సర్వీసు మాత్రమే అంటుబాటులో ఉండేది. అది, చెన్నై నుంచి ఉదయం 8 గంటల 5 నిమిషాలకు విజయవాడకు వచ్చి, 8 గంటల 45 నిమిషాలకు విశాఖకు బయలుదేరేది. కానీ, చెన్నై నుంచి విమానంలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల చాలా మంది హైదరాబాద్ మీదుగా విశాఖకు చేరుకునేవారు. ఇప్పుడు ఈ ఇబ్బందులు తొలగనున్నాయి. విజయవాడ నుంచి ఉదయం విశాఖకు వెళ్లి పనులు చూసుకొని రాత్రికి అందుబాటులో ఉండే విమానాల్లో తిరిగి విజయవాడకు చేరుకోవచ్చని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడ నుంచి విశాఖకు ఉదయం వేళల్లో విమాన సర్వీసును పునరుద్ధరిస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. జూన్ 1వ తేదీ నుంచి ఇండిగో సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్న పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ ప్రయాణికులతో పాటు వ్యాపార వర్గాల వారికి ఉపయోగకరంగా ఉండే ఈ సర్వీసు మాదిరిగానే మరిన్ని విమాన సర్వీసులు పెడతారని ఆశిస్తున్నట్టు గంటా శ్రీనివాస రావు ట్వీట్ చేశారు.

# శ్రీవారి మెట్టు నడక మార్గంలో వెళ్తున్నారా..

తిరుమల: శ్రీవారి భక్తులకు టీటీడీ ఈవో శ్యామల రావు గుడ్ న్యూస్ చెప్పారు. శ్రీవారి మెట్టు నడక మార్గంలో టీటీడీ ఈవో శ్యామలరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. శ్రీవారి దివ్యదర్శనం టోకెన్ల జారీలో భక్తులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. శ్యామలరావు తనిఖీలు నిర్వహించారు. శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు ఇబ్బందులు తప్పేలా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే తిరుపతి నుంచి శ్రీవారి మెట్టుకు భక్తుల సంఖ్యను పెంచే అంశాన్ని పరిశీలిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. ఇలా వచ్చే వారిలో కొంతమంది భక్తులు ముందే శ్రీవారి దర్శనం టికెట్లు బుక్ చేసుకుని వస్తే.. మరికొంతమంది భక్తులు నడకమార్గం ద్వారా తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకుంటూ ఉంటారు. అలిపిరి నడక మార్గం నుంచే కాకుండా శ్రీవారి మెట్టు నుంచి కూడా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. అలిపిరి నడకమార్గంతో పోలిస్తే శ్రీవారిమెట్టు మార్గం మెట్లు తక్కువగా ఉండటంతో కొంతమంది భక్తులు అక్కడి నుంచి తిరుమలకు వెళ్లడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. ఇక తిరుమలకు కాలినడకన వెళ్లేవారికి టీటీడీ దివ్య దర్శనం టోకెన్లు జారీ చేస్తుంది అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల వద్ద శ్రీవారి దివ్య దర్శనం టైమ్ స్లాట్ టోకెన్లు జారీ చేస్తోంది. అయితే శ్రీవారిమెట్టు వద్ద వీకెండ్స్, సెలవు రోజుల్లో ఈ దివ్యదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లకు భారీ డిమాండ్ ఉంటోంది.



ఈ డిమాండ్‌ను కొంతమంది ఆటోడ్రైవర్లు సొమ్ము చేసుకుంటున్నారు. శ్రీవారి దర్శనం కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు శ్రీనివాస మంగాపురం, రైల్వే స్టేషన్, తిరుపతి బస్టాండ్ వద్ద మాయమాటలు చెప్పి శ్రీవారి మెట్టు వద్ద దివ్యదర్శనం టోకెన్లు ఇప్పిస్తామని ఆటోలలో ఎక్కించుకుంటున్నారు. ఒక్కో భక్తుడి నుంచి వందల్లో వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో శ్యామలరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు, తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు టోకెన్లు పొందటంలో అసౌకర్యానికి గురౌతున్నట్లు తెలియటంతో టీటీడీ ఈవో, టీటీడీ ఏఈవో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీటీడీ ఈవో శ్యామలరావు తిరుమల శ్రీవారి దర్శనం కోసం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

శ్రీవారి మెట్టు మార్గంలో దివ్యదర్శనం టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని టీటీడీ ఈవో చెప్పారు. టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను ఆటోడ్రైవర్లు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నట్లు తెలిసిందన్నారు. భక్తుల నుంచి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్న టీటీడీ ఈవో.. ఈ నేపథ్యంలో భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించుకుంటామని.. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుంచి శ్రీవారి మెట్టుకు బస్సుల సంఖ్య పెంచటం సహా.. శ్రీవారి మెట్టు వద్ద టోకెన్లు జారీ చేసే కేంద్రాలను పెంచే విషయాన్ని ఆలోచిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

# మ్యారేజ్ సర్టిఫికేట్‌తో ఇన్ని ప్రయోజనాలా..

ఆంధ్రప్రదేశ్: ఓ ముఖ్యమైన విషయంలో కొత్త జంటలు అంతగా శ్రద్ధ చూపించడం లేదు. అదే మ్యారేజ్ రిజిస్ట్రేషన్.. వివాహ నమోదు అనేది చట్టబద్ధమైన ప్రక్రియ. పెద్దల అంగీకారంతో, బంధుమిత్రుల సమక్షంలో ఒక్కటయ్యే వధూవరులు.. తమ వివాహాన్ని అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. దీంతో తప్పనిసరిగా వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్తున్నారు.

మ్యారేజ్ సర్టిఫికేట్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. ఉద్యోగులకు నామినీ నమోదు సమయంలో మ్యారేజీ సర్టిఫికేట్ అవసరపడుతుందని చెప్తున్నారు. భార్యను లేక భర్తను నామినీగా నమోదు చేయాలనుకుంటే వివాహ నమోదు పత్రం అవసరమని సూచిస్తున్నారు. అలాగే విదేశాలకు వెళ్లేటప్పుడు పాస్‌పోర్టు, వీసా, వర్క్ పర్మిట్, ఇన్సూరెన్స్ వంటి వాటికి ఈ సర్టిఫికేట్ అవసరమని చెప్తున్నారు. ఇక ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల లబ్ధి పొందాలన్నా మ్యారేజీ సర్టిఫికేట్ ముఖ్యమని సలహా ఇస్తున్నారు.

**మ్యారేజ్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు**

మరోవైపు మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వ యంత్రాంగానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పెళ్లికి సంబంధించిన శుభలేఖతో పాటుగా వధూవరుల పాస్?పోర్టు సైజు ఫోటోలు, వయసు ధ్రువీకరణ కోసం బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు జిరాక్సులను అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. అలాగే పదోతరగతి చదివి ఉంటే పదో తరగతి మార్కుల జాబితా జిరాక్స్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే వధూవరుల తరుపున ఇద్దరి చొప్పున సాక్షి సంతకాలు అవసరం. ఈ వివరాలన్నింటిని గ్రామ, వార్డు సచివాలయ అధికారులకు అందజేస్తే వారు పరిశీలిస్తారు. పంచాయతీ లేదా మున్సిపాలిటీ ఆఫీసుకు పంపుతారు. అనంతరం రూ.500 ఫీజు చెల్లించి మ్యారేజీ సర్టిఫికేట్ పొందొచ్చు. మ్యారేజ్ సర్టిఫికేట్ పొందేందుకు మరో విధానం కూడా అందుబాటులో ఉంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం లో స్లాట్ బుక్ చేసుకోవటం ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా వివాహాన్ని నమోదు చేసుకోవచ్చు. కొత్తగా పెళ్లైనవారు, మ్యారేజీ సర్టిఫికేట్ లేని వారు.. తమ వివాహాన్ని రిజిస్ట్రర్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

# యువతకు ఉచితంగా ఒరాకిల్ క్లౌడ్ ట్రైనింగ్.



ఆంధ్రప్రదేశ్: అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం.. నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రైవేటు రంగంలో కూడా యువతకు పెద్దగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. దానిలో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని.. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనకు అవకాశం కల్పిస్తోంది. ఇక తాజాగా ఏపీ ప్రభుత్వం ఒరాకిల్, ష్నైడర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనిలో భాగంగా యువతకు ఉచితంగా ఒరాకిల్ క్లౌడ్ ట్రైనింగ్ ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలో యువతకు శిక్షణనిచ్చేందుకు ఒరాకిల్ కంపెనీతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఒప్పందం చేసుకుంది. ఈమేరకు మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో సోమవారం నాడు.. ఒరాకిల్, ఏపీఎస్ఎస్‌డీసీ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ఎంపికచేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్‌స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది. మహిళలు, ఆర్థికంగా వెనకబడిన వర్గాల యువతకు ఒరాకిల్ క్లౌడ్ నైపుణ్యాలు అందించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం.

దీనిలో భాగంగా మొదటి సంవత్సరం లక్ష, రెండు, మూడు సంవత్సరాల్లో.. ఒక్కో ఏడాదికి లక్షన్నర మంది చొప్పున మొత్తం 3 ఏళ్లలో 4 లక్షల మందికి ఒరాకిల్ మైలెర్న్ డిజిటల్ ప్లాట్‌ఫాంలో శిక్షణనిస్తారు. ఇందుకోసం అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఫ్రీగానే ట్రైనింగ్ ఇస్తారు. ఇక ఒరాకిల్ అందించే సేవల కోసం ఏపీఎస్ఎస్‌డీసీ ప్రత్యేకంగా వెబ్‌సైట్ రూపొందించనుంది.

ఎలక్ట్రానిక్స్, హరిత ఇంధనం, నిర్మాణ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీతో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఒప్పందం కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన యువతను తయారు చేయడమే ఈ ఒప్పందం ముఖ్య లక్ష్యం. దీనిలో భాగంగా 2027 మార్చి వరకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలు, న్యాక్ శిక్షణ కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తారు. పరిశ్రమ అవస రాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాల తో సుమారు తొమ్మిది వేల మంది యువతకు శిక్షణనిస్తారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తి మేరకు మంగళగిరిలో రూ.15 కోట్లతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఈ రెండు కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి కల్పనకు దారి చూపనున్నారు.

# వండుకోవటానికి, పడుకోవడానికి టైమ్ లేకున్నా..

ఆంధ్రప్రదేశ్: తెలుగుదే శం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన సాదినేని యామిని శర్మ, ప్రస్తుతం బీజేపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ఆమె కుమార్తె అమెరికాలో డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేయడంతో యామిని శర్మ ట్వీట్ చేశారు. గతంలో టీడీపీ ఫైర్ బ్రాండ్ లీడర్‌గా గుర్తింపు పొందిన యామిని శర్మ, 2023లో టీడీపీకి రాజీనామా చేసి 2024లో బీజేపీలో చేరారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు.

సాదినేని యామిని శర్మ.. ఏపీ రాజకీయాల్లో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న మహిళా నేత. తొలుత తెలుగుదేశం పార్టీలో పనిచేసిన సాదినేని యామిని శర్మ.. ఆ తర్వాత ఏపీలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల కారణంగా టీడీపీని వీడారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. మంచి వాగ్ధాటి కలిగిన నేతగా గుర్తింపు తెచ్చుకున్న సాదినేని యామిని శర్మకు.. ఏపీ రాజకీయ అంశాలపైనా, సమకాలీన రాజకీయ విషయాలపైనా మంచి పట్టుంది. అందుకే డిబేట్లలో ఎక్కువగా కనిపిస్తుంటారు. ఇక సాదినేని యామిని శర్మ కూతురు అమెరికాలో చదువుకుంటున్నారు. ఇటీవలే బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేశారు. డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ (ఇంజనీరింగ్) పూర్తిచేయటంతో కుమార్తెను అభినందిస్తూ సాదినేని యామిని శర్మ ఇటీవల ఓ ట్వీట్ చేశారు.



" కంగ్రాట్యులేషన్స్ మై స్వీట్ డార్లింగ్. వండుకోడానికి టైమ్, ఓపిక లేకపోయినా, నిద్ర పోవడానికి కూడా సమయం లేకపోయినా, ఇంటికి, కుటుంబ సభ్యులకు 4 ఏళ్ళు దూరంగా ఉన్నా ఏ రోజు తన లక్ష్యాన్ని మరవలేదు. ఎలాగైనా మంచి గ్రేడ్ తో డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ (ఇంజనీరింగ్) పూర్తి చేయాలని పట్టుదలతో కష్టపడింది. సాధించింది. నిన్ను చూస్తే గర్వంగా ఉంది. పిల్లలు ప్రయోజకులు అయినప్పుడే కదా తల్లితండ్రులకు నిజమైన ఆనందం, గర్వ కారణం." అంటూ సాదినేని యామిని శర్మ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ నెట్టింట వైరల్ కాగా.. సాదినేని యామిని శర్మను అభినందిస్తూ పలువురు నెటిజన్లు కామెంట్లు పెట్టారు.

తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో సాదినేని యామిని శర్మ.. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా గుర్తింపు సంపాదించుకున్నారు. వైసీపీ విధానాలను ఎండగడుతూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే 2023 నవంబర్‌లో సాదినేని యామిని టీడీపీకి రాజీనామా చేశారు. టీడీపీ అధికార ప్రతినిధి హోదాతో పాటు తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం 2024 ఫిబ్రవరిలో సాదినేని యామిని బీజేపీ గూటికి చేరారు. బీజేపీ నేత, కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమక్షంలో సాదినేని యామిని శర్మ కాషాయ కండువా కప్పుకొన్నారు. అప్పటి నుంచి భారతీయ జనతా పార్టీ తరుపున కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తున్నారు. అలాగే సోషల్ మీడియా మాధ్యమాల్లోనూ సాదినేని యామిని యాక్టివ్‌గా ఉంటారు.




# ఓబుళాపురం మైనింగ్ కేసులో..

అనంతపురం: ఓబుళాపురం మైనింగ్ కంపెనీ అక్రమ తవ్వకాల కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం గాలి జనార్ధన్ రెడ్డితో సహా పలువురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. సబితా ఇంద్రారెడ్డి, కృపానందంలను నిర్దోషులుగా ప్రకటించింది. గతంలో శ్రీలక్ష్మిని హైకోర్టు నిర్దోషిగా తేల్చింది. ఈ తీర్పు రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 14 ఏళ్ల క్రితం సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమ తవ్వకాల కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం (మే 06న) రోజున కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ1 బీవీ శ్రీనివాస రెడ్డి, ఏ2 గాలి జనార్ధన్ రెడ్డి, ఏ3 వీడీ రాజగోపాల్, ఏ4 ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, ఏ7 అలీ ఖాన్‌కు సీబీఐ కోర్టు శిక్ష విధించింది. గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ శ్రీనివాస్ రెడ్డి, వీడీ రాజగోపాల్, మెఫజ్ అలీ ఖాన్‌తో పాటు ఓఎంసీ కంపెనీని దోషులుగా తేల్చిన న్యాయస్థానం.. ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. అయితే.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కృపానందంలను న్యాయస్థానం నిర్దోషులుగా ప్రకటించింది.

ఈ కేసులో గతంలోనే ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని హైకోర్టు నిర్దోషిగా తేల్చింది. విచారణ సమయంలో ఒక నిందితుడు మరణించాడు. 2004-2009 మధ్య గనుల శాఖ మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నారు.

ఏపీ అనంతపురం జిల్లాలోని ఓబుళాపురం మైనింగ్ కంపెనీలో అక్రమ తవ్వకాలు జరిగాయని, దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఆ సమయంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారం అప్పట్లో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. సీబీఐ ఈ కేసును విచారించి.. పలువురిపై ఛార్జ్ షీట్ దాఖలు చేసింది.

**న్యాయస్థానం తీర్పులోని ముఖ్యాంశాలు..**

గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ శ్రీనివాస్ రెడ్డి, వీడీ రాజగోపాల్, మెఫజ్ అలీ ఖాన్, ఓఎంసీ కంపెనీని దోషులుగా నిర్ధారించింది.

దోషులకు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.సబితా ఇంద్రారెడ్డి, కృపానందంలను నిర్దోషులుగా ప్రకటించింది.గతంలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని హైకోర్టు నిర్దోషిగా తేల్చింది.

విచారణ సమయంలో ఒక నిందితుడు మరణించాడు.

ఈ తీర్పుతో ఓబుళాపురం మైనింగ్ కేసులో సుదీర్ఘ న్యాయపోరాటానికి తాత్కాలికంగా ముగింపు లభించింది. అయితే, దోషులుగా తేలిన వారు ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి అప్పీల్ చేసే అవకాశం ఉంది. ఈ కేసు రాజకీయంగానూ, న్యాయపరంగానూ మరింత చర్చకు దారితీసే అవకాశం ఉంది.

# చేప మందు పంపిణీకి డేట్స్ ఫిక్స్!

తెలంగాణ: ఆస్తమా రోగులకు బత్తిని కుటుంబ సభ్యులు గుడ్ న్యూస్ చెప్పారు. ఎంతో ప్రసిద్ధి చెందిన చేప మందును ఈ ఏడాది కూడా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. జూన్ 8,9న చేప మందు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

తెలంగాణలో మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రతి ఏడాది చేప ప్రసారం పంపిణీ చేస్తారనే విషయం తెలిసిందే. నగరానికి చెందిన బత్తిని కుటుంబ సభ్యులు గత 178 ఏళ్లుగా ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు. ఈ చేప ప్రసాదం ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుందని ప్రజల నమ్మకం. ఈ ప్రసాదం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది ఉబ్బసం బాధితులు నగరానికి రెండ్రోజుల ముందే చేరుకుంటుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చేప ప్రసాదం పంపిణీకి సంబంధించిన డేట్స్ ఫిక్స్ అయ్యాయి. బత్తిని కుటుంబ సభ్యులు చేప ప్రసాదం పంపిణీ తేదీలను ప్రకటించారు.

తెలంగాణ ప్రభుత్వం అందుకు సంపూర్ణ సహకారం అందించింది. నీటి సరఫరా, రవాణా, విద్యుత్, పోలీసు భద్రత, మత్స్య శాఖ సహకారంతో చేప ప్రసాదం పంపిణీ చేశారు. ఈ ఏడాది కూడా మృగశిర కార్తె సందర్భంగా.. జూన్ 8, 9 తేదీల్లోనే చేప ప్రసాదం అందించనున్నట్లు బత్తిని కుటుంబ సభ్యులు ప్రకటించారు. కాగా, ఈ ఏడాది 5 నుంచి 6 లక్షల మంది ఈ చేప ప్రసాదం కోసం వస్తారని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని బత్తిని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదు..

తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చేసిన వ్యాఖ్యలను ఈటల రాజేందర్ ఖండించారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి నెలకు 20 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంటే దివాళా తీసిందని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. చేతకాకపోతే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి, ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్యానికి ముందే, నిజాం కాలంలో తెలంగాణ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, టెలిఫోన్ వంటి సౌకర్యాలు ఉన్నాయని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాకతీయులు తవ్వించిన చెరువులు తెలంగాణలో ఉన్నాయని అన్నారు. సన్న బియ్యం తిన్న మొట్ట మొదటి రాష్ట్రాన్ని దివాలా తీసిన రాష్ట్రంగా చూపడం సరికాదన్నారు. 2014 లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29 వేల కోట్లు అని ఈటల తెలిపారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు అని సూచించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు



దారితీసాయి. ఈ క్రమంలో.. తెలంగాణ ఎన్నడు కూడా పేద రాష్ట్రం కాదని ఈటల రాజేందర్ అన్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ముఖ్యమంత్రి ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు.

2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం 29 వేల కోట్ల రూపాయలని ఈటల రాజేందర్ చెప్పారు. ఏటా 5 వేల కోట్ల రూపాయల నుంచి 10 వేల కోట్ల ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో లక్షా 19 వేల కోట్ల రూపాయలు, 2024-25వ సంవత్సరంలో లక్షా 25 వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని వివరించారు. పన్నేతర ఆదాయం 2014లో 6వేల కోట్ల రూపాయలు ఉండగా.. అది 2023-24లో 20 వేల కోట్ల రూపాయలకు పెరిగిందని ఆయన చెప్పారు. చేతకాకపోతే రాజీనామ చేయాలి కానీ, రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రంగా చూపించొద్దని హితవు పలికారు. అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షా 30 వేల కోట్ల రూపాయల అప్పు చేసిన రేవంత్ రెడ్డి.. ప్రజలకు క్షమాపణ చెప్పి, రాజీనామా చేయాలని ఈటల డిమాండ్ చేశారు. దివాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ దివాళ



తీసిందని అన్నారు. నెలకు దాదాపు 20 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంటే.. దివాళా తీసిందని ఎలా అంటారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని ఈటల మండిపడ్డారు.

# విద్యాశాఖ కఠిన నిర్ణయం..

తెలంగాణ: ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇకపై తరగతి గదుల్లో మొబైల్ ఫోన్లు వాడకూడదని తెలంగాణ విద్యాశాఖ నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వినియోగిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోనున్నారు. అయితే ఈ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. కొందరు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తుండగా.. మరి కొందరూ వ్యతిరేకిస్తున్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వారు తరగతి గదుల్లో మొబైల్ ఫోన్లు వినియోగించేదుకు అనుమతి లేదు. ఈ మేరకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాల్లో విభిన్న అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇంతకు ప్రభుత్వం ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంది..

ప్రభుత్వ ఉపాధ్యాయులు తరగతి గదుల్లో, పాఠాలు చెప్పే సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యాశాఖ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై కసరత్తు ప్రారంభించింది. గతంలో కొన్ని చోట్ల.. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో కొందరు టీచర్లు క్లాసులు చెప్పకుండా.. తరగతి గదిలో మొబైల్ ఫోన్ చూస్తూ టైమ్ పాస్ చేస్తూన్నా రంటూ స్థానిక ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు డీఈఓలకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉపాధ్యాయులు తరగతి గదుల్లో మొబైల్స్ వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.



ఇందులో భాగంగా, హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో ఇటీవల ముగిసిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా డీఈఓలకు పలు సూచనలు చేశారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులు.. తరగతి గదుల్లో మొబైల్ వాడటాన్ని పూర్తిగా నిషేధిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని వెల్లడించారు. అంతేకాదు, పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు అతిక్రమించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని యోగితా రాణా సూచించారు. అయితే తెలంగాణ విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు మిశ్రమ స్పందనను కనబరుస్తున్నాయి. కొందరు ఉపాధ్యాయులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ అవసరం అని చెబుతున్నారు. కానీ మరికొందరు మాత్రం విద్యాశాఖ తీసుకున్న ఈ చర్యను సమర్థిస్తున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ట్యాబ్‌లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

**అడ్మిషన్ల కోసం ప్రతి ఇంటికి టీచర్లు..**

ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లను పెంచడం కోసం సర్కార్ టీచర్లు.. ప్రతి ఇంటికి వెళ్లి పిల్లలను, వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేందుకు ప్రోత్సహించాలి. ఐదు ఏళ్లు నిండిన పిల్లలను బడికి వచ్చేలా వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి అని తెలిపారు. అయితే,ఈ ప్రచారం సరిగా చేయక పోవడం కూడా అడ్మిషన్ల తగ్గుదలకు కారణంగా మారిందని కొంతమంది మాజీ ఉపాధ్యా యులు అభిప్రాయపడుతున్నారు. కనుక ఈ సారి టీచర్లు.. కచ్చితంగా అడ్మిషన్స్ సంఖ్యను పెంచాలని యోగితా రాణి తెలిపారు.

# రైతులకు గుడ్‌న్యూస్..

తెలంగాణ: రైతులకు సర్కార్ శుభవార్త చెప్పింది. యాసంగిలో ధాన్యం విక్రయించిన వారికి ప్రభుత్వం వేగంగా చెల్లింపులు చేస్తోంది. కొత్త విధానంతో కొనుగోలు వివరాలు త్వరగా నమోదు కావడంతో మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయి. నల్గొండ జిల్లా చూసుకున్నట్లయితే.. ఇప్పటికే రూ. 186 కోట్లు జమ చేశారు. ప్రైవేట్ వ్యాపారుల కంటే ప్రభుత్వమే ఎక్కువ ధర చెల్లిస్తోంది. సన్న వడ్లకు అదనంగా బోనస్ కూడా ఇస్తున్నారు.

తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్. యాసంగి సీజన్‌లో ధాన్యం విక్రయించిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం వేగంగా చెల్లింపులు చేస్తోంది. గతంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు రావడానికి చాలా సమయం పట్టేది. కొనుగోలు వివరాలను ట్యాబ్‌లో ఎంటర్ చేయడంలో నిర్వాహకుల జాప్యం, మిల్లర్లు ట్రక్‌షీట్ నమోదు చేయడంలో ఆలస్యం జరగటం వంటి కారణాల వల్ల



సమయం పట్టేది. అయితే ఈసారి ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. దీంతో త్వరగానే అకౌంట్లలో డబ్బులు జమ అవుతున్నాయి.

కొత్త విధానం ప్రకారం.. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే అధికారులు ట్యాబ్‌లో ఎంట్రీ చేస్తున్నారు. అంతేకాకుండా, రైతు, లారీ డ్రైవర్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కలిసి లోడ్ చేసిన లారీ ముందు ఫోటో దిగి, నోట్‌క్యామ్ యాప్‌లో పౌరసరఫరాల శాఖ అధికారికి అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధానం వల్ల ఏపీఎంఎస్‌లో ట్యాబ్ ఎంట్రీలు త్వరగా పూర్తవుతున్నాయి. మిల్లర్లు కూడా ధాన్యం దిగుమతి చేసుకున్న వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ చర్యల ఫలితంగా రైతుల ఖాతాల్లో డబ్బులు కేవలం మూడు రోజుల్లోనే జమ అవుతున్నాయి. ఉదాహరణకు నల్గొండ జిల్లాను తీసుకుంటే.. సోమవారం నాటికి 1,19,543 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా.. రూ. 233.77 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే రూ. 203.50 కోట్లకు బిల్లులు జారీ చేయగా.. అందులో రూ. 186 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. మరో రూ. 18 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లు క్వింటాకు రూ. 1750 నుండి రూ. 1850 వరకు చెల్లిస్తుండగా.. ప్రభుత్వం నాణ్యమైన ధాన్యానికి కనీస మద్దతు ధర కింద క్వింటాకు రూ. 2,320 చెల్లిస్తోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతులు క్వింటాకు రూ. 400 నుండి రూ. 500 వరకు అదనంగా పొందుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు చెల్లింపులకు వారం నుండి 10 రోజుల సమయం తీసుకుంటుండగా.. ప్రభుత్వ కేంద్రాల్లో మూడు రోజుల్లోనే డబ్బులు జమ అవుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక సన్న వడ్లకు సర్కార్ రూ. 500 బోనస్ కూడా ఇస్తోంది.

# ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె వాయిదా



తెలంగాణ: (మే 07) నుంచి సమ్మెకు దిగాల్సిన ఆర్టీసీ ఉద్యోగులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె విరమిస్తున్నట్టు ఆర్టీసీ జేఏసీ ఈ నిర్ణయం తీసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో చర్చలు సఫలం అయ్యాయి. మరోవైపు.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కమిటీని నియమించడంతో సమ్మె విరమణకు దారితీసింది.

తెలంగాణ ప్రజలకు బిగ్ అప్డేట్. తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన ముఖ్యమైన ప్రకటన వెలువడింది. రేపటి (మే 7) నుంచి జరగాల్సిన రాష్ట్రవ్యాప్త ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ.. లేనిపక్షంలో మే 7వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ గతంలో ప్రభుత్వానికి, యాజమాన్యానికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే.. ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు మంగళవారం (మే 05) రోజున రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చలు జరిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో జరిగిన చర్చలు సత్ఫలితాలనివ్వడంతో కార్మికులకు ఊరట లభించింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో సమ్మెను విరమిస్తున్నట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో దాదాపు మూడు గంటల పాటు జరిగిన చర్చల్లో ఆర్టీసీ ఉద్యోగుల ప్రధాన డిమాండైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఈ చర్చల అనంతరం ఆర్టీసీ జేఏసీ నాయకులు మీడియాతో తమ అభిప్రాయాలను వెల్లడించారు.

జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఉద్యోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశంపై తమ ఆందోళనను వ్యక్తం చేయగా.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వమే స్వయంగా ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని వారు తెలిపారు.

కారుణ్య నియామకాల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని జేఏసీ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. సింగరేణి తరహాలో రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని తాము కోరినట్లు వారు వివరించారు. అంతేకాకుండా, విశ్రాంత ఉద్యోగుల బకాయిలు, వేతన సవరణ వంటి అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని వారు తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని తాము నిర్ణయించుకున్నామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. అందువల్ల, తాత్కాలికంగా మాత్రమే సమ్మెను వాయిదా వేస్తున్నట్లు జేఏసీ నేతలు ప్రకటించారు. అయితే, తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే.. తప్పకుండా మళ్లీ సమ్మె తేదీని ప్రకటిస్తామని హెచ్చరించారు. ఇది కేవలం తాత్కాలిక వాయిదా మాత్రమేనని జేఏసీ నేతలు పునరుద్ఘాటించారు.

మరోవైపు.. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీలో నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్ సభ్యులుగా ఉండనున్నారు. ఉద్యోగ సంఘాలతో విస్తృతమైన చర్చలు జరిపి.. వారి సమస్యలు, డిమాండ్లపై సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి సమర్పించాలని కమిటీని ఆదేశించారు.

> ఏం కోరుకున్నా.. ప్రసాదిస్తా అని చెప్పాడు. ఎన్నికలు అయిపోయిన 15 రోజుల్లోనే.. నేను ఆర్థికంగా దివాళా తీశాను. నా దగ్గర ఒక్క రూపాయి కూడా లేదు. ప్రభుత్వాన్ని నడపటం నాకు చేతకాదు. ఉద్యోగుల జీతాలు కూడా వచ్చే నెలలో ఎలా ఇవ్వాలో తెలియటం లేదు. కాబట్టి ప్రజలే భరించాలి.. ప్రజలే నడిపించాలి.. ప్రజలే నాకు డబ్బులు ఇవ్వాలని ప్రజల మీద పడ్డాడు. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారపూర్వ కంగా నేను దివాళా తీసానని ప్రకటించుకున్న సందర్భం ఇంత వరకు జరిగి ఉండదు.'

# పెద్దాయన పదేళ్ల క్రితమే చెప్పాడుగా..!


తెలంగాణ: ఆర్థిక పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. హామీలను నెరవేర్చలేదంటూ ఉద్యోగులు సమ్మెకు సిద్ధమవుతుండగా.. రాష్ట్రానికి ఆదాయం లేదని.., అప్పు లభించడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విమర్శలకు తావిచ్చాయి. ఉమ్మడి ఏపీలో రోశయ్య చేసిన పాత వ్యాఖ్యల వీడియోను నెటిజన్లు షేర్ చేస్తూ.. పెద్దాయన ఆనాడే చెప్పారంటూ పోస్టులు పెడుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందంటూ ప్రభుత్వ ఉద్యోగులు పెన్ డౌన్ చేసేందుకు రెడీ అవుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యోగులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. హైదరాబాద్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో జరిగిన ఓ సమావేశంలో మాట్లాడిన సీఎం.. ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి ఇచ్చిన అల్టిమేటంపై కాస్త ఘాటుగానే స్పందించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే ఉద్యోగులు సహకరించాల్సిందిపోయి సమరం చేస్తామని చెప్పటం సరైంది కాదని అన్నారు.

బ్యాంకుల వద్ద అణాపైసా అప్పు పుట్టట్లేదని.. ఢిల్లీకి వెళితే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వట్లేదన్నారు. కేంద్రం పెద్దల వద్దకు వెళితే.. చెప్పులు ఎత్తుకెళ్లేందుకు వచ్చిన దొంగల్లా చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో రహదారులు వేయటం కాదు కదా.. గుంతలను డాంబర్‌తో పూడ్చేందుకు కూడా డబ్బుల్లేవని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి అదనపు ఆదాయం రావాలంటే.. ఖర్చులు తగ్గించడం లేదా కొత్త పన్నులు విధించటమే మార్గాలన్నారు. సంక్షేమ పథకాలు నిలిపివేయటం.. నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం వంటి చర్యల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చునని.. ఈ రెండు విధానాల్లో దేనిని ఎంచుకోవాలో ప్రజలతో చర్చించి నిర్ణయిద్దామని ఉద్యోగులకు వెల్లడించారు. ఇలా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయం, అప్పులు, వడ్డీలపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు.

కాగా, సీఎం రేవంత్ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారాయి. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి దెబ్బతీస్తున్నారని పలువురు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి.. ఇలా మాట్లాడటం సరైంది కాదని అంటున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఉమ్మడి ఏపీలో ముఖ్యమంత్రి, 16 సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన దివంగత రోశయ్య పాత వీడియోను వైరల్ చేస్తున్నారు.

ఆ వీడియోలో రోశయ్య మాట్లాడుతూ.. 'ఓ నేత ఎన్నికల ముందు ప్రజలకు ఇష్టం వచ్చిన హామీలు ఇచ్చాడు. ఏం కోరుకున్నా.. ప్రసాదిస్తా అని చెప్పాడు. ఎన్నికలు అయిపోయిన 15 రోజుల్లోనే.. నేను ఆర్థికంగా దివాళా తీశాను. నా దగ్గర ఒక్క రూపాయి కూడా లేదు. ప్రభుత్వాన్ని నడపటం నాకు చేతకాదు. ఉద్యోగుల జీతాలు కూడా వచ్చే నెలలో ఎలా ఇవ్వాలో తెలియటం లేదు. కాబట్టి ప్రజలే భరించాలి.. ప్రజలే నడిపించాలి.. ప్రజలే నాకు డబ్బులు ఇవ్వాలని ప్రజల మీద పడ్డాడు.



భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారపూర్వకంగా నేను దివాళా తీసానని ప్రకటించుకున్న సందర్భం ఇంత వరకు జరిగి ఉండదు.' అని అన్నారు.

ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్‌లో ఉన్న రోశయ్య పైవిధంగా కామెంట్స్ చేశారు. అయితే ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అప్పు పుట్టడం లేదని ప్రజల వద్దే డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని అనటం హాట్ టాఫిక్‌గా మారింది. ప్రతిపక్షంలో ఉంటే ఒకలా.. అధికారంలో ఉంటే మరోలా.. అంటూ నెటిజన్లు రోశయ్య వీడియోను వైరల్ చేస్తున్నారు. పెద్దాయన ఆనాడే చెప్పాడని.. మనకే లేటుగా అర్థమైందంటూ పోస్టులు పెడుతున్నారు. ఏ ముఖ్యమంత్రి అయినా.. ఈ విధంగా మాట్లాడి రాష్ట్రాన్ని అవమానించకూడదని తగదని తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఫేస్‌ప్యాక్ వేసుకునేప్పుడు.. ఈ తప్పులు చేయకూడదు..!





అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని.. ప్రతి ఒక్క అమ్మాయి, మహిళ కోరుకుంటుంది. వారి సౌందర్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి, వారి అందాన్ని కాపాడుకోవడానికి ఏవేవో స్కిన్‌కేర్ రొటీన్స్ ఫాలో అవుతుంటారు. ఎక్కువమంది ఫాలో అయ్యే.. బ్యూటీకేర్ రొటీన్ ఫేస్ మాస్క్‌లు. వారి అందానికి మెరుగులు పెట్టడానికి.. ఇంట్లో దొరికే సహజమైన వస్తువులతోనే.. ఫేస్‌మాస్క్‌లు వేసేస్తూ ఉంటారు. అయితే, ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేసే కొన్ని పొరపాట్ల కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేయకూడని 5 పొరపాట్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

ప్యాచ్ టెస్ట్ చేయట్లేదా.. కొత్తరకం ఫేస్‌మాస్క్ అప్లై చేసేముందు.. ప్యాచ్ టెస్ట్ కచ్చితంగా చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఒకరికి బాగా పనిచేసే.. ఫేస్ ప్యాక్ మరొకరికి పడకపోవచ్చు. దానిలో పదార్థాలు అలెర్జీ, చికాకు కలిగించవచ్చు. మీరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసేముందు.. ఏదైనా చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయండం మర్చిపోకండి.




రాగులతో ఇలా మాస్క్ వేసుకుంటే.. మొటిమలు మాయం అవుతాయ్, పిగ్మెంటేషన్ కూడా దూరం అవుతుంది..! తరచూ ఫేస్ ప్యాక్ వేస్తున్నారా.. కొంతమంది అందంగా కనిపించాలని తరచూ ఫేస్ ఫ్యాక్స్ వేస్తుంటారు. అయితే వీటిని తరచుగా అప్లై చేస్తే.. ఓవర్ ఎక్స్‌ఫోలియేషన్ అవుతుంది. దీనికారణంగా చర్మం పొడిబారుతుంది, కొన్నిసార్లు చికాకు కూడా కలిగిస్తుంది. . ఓవర్-ఎక్స్‌ఫోలియేషన్ చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. అతి ఏదైనా హాని చేస్తుందని గుర్తుంచుకోండి.

ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. కొంతమంది ముఖం శుభ్రం చేసుకోకముందే.. ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకుండా.. ప్యాక్ అప్లై చేస్తే.. ఉత్పత్తి సమర్థవంతంగా చర్మంలోని వెళ్లదు. దీనివల్ల ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేయదు. ఏదైనా ఫేస్ ప్యాక్ వేసుకునే ముందు మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు. ప్యాక్‌వేసి ఎక్కువసేపు ఉంచుకోవద్దు.. కొందరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసి.. ఎక్కువసేపు ఆరనిస్తారు. ఇలా చేస్తే.. చర్మానికి చికాకు కలిగిస్తుంది. అంతేకాదు, చర్మంలోని సహజ నూనెలు కోల్పోతాయి. మీరు ప్యాక్ ఆరిన వెంటనే శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

# ఈ ఆసనాలు చేస్తే సైనస్ తగ్గుతుందట..







సైనస్ ఉంటే ముక్కు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. ఇది చలికాలంలో మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలం టే ఈ ఆసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి. మన శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే మనం హెల్దీగా ఉండగలం. కానీ, కొన్ని సమస్యల కారణంగా శ్వాస సమస్యలు వస్తాయి. అందులో సైనస్ కూడా ఒకటి. దీని వల్ల ముక్కు రంధ్రాలు మూసుకుపోతాయి. దీనిని అస్సలు తేలిగ్గా తీసుకోలేం. కానీ కొన్ని యోగాసనాలతో సైనస్ సమస్యని పరిష్కరించుకోవచ్చు. సేతు బంధాసనం.. ఇది బ్రిడ్జ్ పోజ్ అని చెప్పొచ్చు. దీనిని చేయడం వల్ల బ్యాక్, కాళ్ళను బలంగా చేస్తుంది. మీ గొంతు, ఛాతీని క్లియర్ చేస్తుంది. మూసుకుపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందేలా చేస్తుంది. ప్రాణాయామం.. ఇందులో ముఖ్యంగా అనులోమ, విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులు నాసికా రంధ్రాలను క్లియర్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు నియంత్రిస్తాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. దీంతో ఆక్సిజన్ సరఫరా పెరిగి సమస్యకి పరిష్కారం లభిస్తుంది. భుజంగాసన.. ఇది మీ ఛాతీని ఎక్స్‌పాండ్ చేసి సైనస్ సమస్యల నుండి రిలాక్స్ చేసే నాగు పాము భంగిమ. దీనిని చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అయి వెన్నెముకని బలంగా చేసి వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఛాతీలో ఇబ్బంది తగ్గడంతో సైనస్ కూడాతగ్గుతుంది. పర్వతాసన.. ముక్కు రంధ్రాలను క్లియర్ చేసి మంట నుండి రిలాక్స్ చేసేలా చేస్తుంది. దీనిని చేయడం వల్ల భుజాలు, చేతులని చాచి చేయొచ్చు. దీని వల్ల సైనస్ వంటి సమస్యలు దూరమవుతాయి.

# తిన్న తర్వాత సోడా కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా..





చాలా మందికి బిర్యానీ తింటూ కూల్ డ్రింక్స్ తాగడం అలవాటు. దీని వల్ల కడుపులో హాయిగా ఉందనుకుంటారు. కానీ, కొన్ని సమస్యలున్నాయి. అవేంటో తెలుసుకోండి. తిన్న తర్వాత సోడా, కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా.. జాగ్రత్త.. ఏదైనా హెవీగా భోజనం చేసినప్పుడు చాలా మంది సోడా, కూల్ డ్రింక్స్ తాగడం చేస్తుంటారు. లేదా నిమ్మకాయ సోడాలో ఉప్పు కలిపి తాగుతారు. దీని వల్ల కడుపులో కాస్తా రిలాక్స్‌గా ఉన్నట్లుగా త్రేన్పులు వస్తాయి. అప్పటికప్పుడు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కానీ, తర్వాత కొన్ని సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.





సోడా తాగితే.. భోజనం చేశాక సోడా తాగితే ఎక్కువగా తినాలనే కోరికలు తగ్గుతాయి. వెంటనే కడుపులో పేరుకుపోయిన గ్యాస్ పోయినట్టుగా అనిపిస్తుంది. కానీ, ఇది తాత్కాలికంగా మాత్రమే. తిన్నాక సోడా తాగితే గ్యాస్ పెరుగుతుంది. దీంతో పాటు చాలా సమస్యలొస్తాయి.

గ్యాస్ పెరిగితే.. కడుపులో గ్యాస్ పెరిగితే పొట్ట నొప్పి వస్తుంది. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా అనిపిస్తుంది. దీంతో కూర్చోలేరు, నించోలేరు ఇబ్బందిగా ఉంటుంది. అదే విధంగా కొంతమందికి గుండెల్లో మంట, మలబద్ధకం, త్రేన్పులు, వెన్నునొప్పి వీటితో పాటు ఛాతీ నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది.

జ్యూసెస్.. ఇక కొంతమంది, అదే విధంగా తిన్న తర్వాత జ్యూస్ కూడా తాగుతారు. ఇలా తాగడం కూడా అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతో బరువు కూడా పెరుగుతారు. అందుకే, వీటిని తాగకపోవడమే మంచిది. ఏం తాగాలి.. తిన్న తర్వాత వేడినీరు తాగడం మంచిది. భోజనం మధ్యలో నీరు తాగొద్దు. తిన్న తర్వాత కాసేపటికి గోరువెచ్చని నీరు, జీలకర్ర నీరు తాగడం మంచిది. మీకు ఏం తాగడం ఇష్టం లేకపోతే కాసేపటి తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. దీంతో తిన్న ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. వీలైతే హెర్బల్ టీలు కూడా తాగొచ్చు.

# గుండెకు చాలా మంచిది







ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచడంలో, జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడానికి ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజూవారీ ప్రతిపాదించిన ఫైబర్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ఫైబర్స్ గట్ మైక్రోబయోటాను మీడియేట్ చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో రకరకాలు ఉండొచ్చు గానీ ప్రధానమైనవి నీటిలో కరిగేది, నీటిలో కరగనిది. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. ఇది కూరగాయలు, విత్తనాలు, దంపుడు బియ్యం, బార్లీ, ఓట్స్ వంటి వాటితో లభిస్తుంది. నీటిలో కరగని ఫైబర్ కాస్త గట్టిగా ఉంటుంది. లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. ఇది విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ మన డైట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గుతారు.. ఫైబర్స్ మన శరీరంలోని గట్ బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఫైబర్ రిచ్ డైట్ మన కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది.. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటాం. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడు తుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. ఫైబర్ రిచ్ డైట్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, ఎందుకంటే మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, విచ్ఛిన్న చేయలేదు. ఇది కార్బోహైడ్రేట్ల కారణంగా.. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.

గుండెకు మంచిది.. ఫైబర్ రిచ్ డైట్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నీటిలో కరగని ఫైబర్ . లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా.. విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ హైపర్‌టెన్షన్‌ను, శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లలో లభించే ఫైబర్ కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు సంభావ్య హానికరమైన పదార్థాలు పెద్దప్రేగు లైనింగ్‌తో సంబంధంలో ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎంత తీసుకోవాలి.. ఫైబర్ అవసరం జీర్ణ వ్యవస్థ పరిమాణాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ కావాలి. ఉదాహరణకు- 50 కిలోల బరువు ఉన్నవారికి రోజుకు 20-25 గ్రాములు అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30-35 గ్రాములు కావాలి.

ఒకప్పుడు బట్టలు టైట్‌గా ఉంటే ఫ్యాషన్. కానీ, ఎప్పటికప్పుడు ట్రెండ్స్ మారుతుంటాయి. కాబట్టి, ప్రజెంట్ కాస్తా లూజ్‌గా ఉండే డ్రెస్సెస్‌ని కూడా ట్రై చేస్తున్నారు. వదులైన బట్టలు వేసుకుంటే స్టైల్‌తో పాటు ఈ లాభాలు కూడా.. నిజానికి లూజ్‌గా ఉండే బట్టలు అంటే అంతగా ఇష్టపడరు. దీని వల్ల తమ లుక్స్ అతగా బాగోవని అనుకునేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది కంఫర్ట్‌నెస్‌ని కోరుకుంటారు. సెలబ్రిటీలు సైతం వదులుగా ఉండే బట్టల్ని స్టైల్ చేసి పోజులివ్వడంతో చాలా మంది లూజ్‌గా ఉండే బట్టల్ని వేసుకుంటున్నారు. మీరు ఇందుకోసం మళ్ళీ షాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో వారి బట్టల్ని స్టైల్ చేయొచ్చు. అందుకోసం ఏ టిప్స్ పాటించాలో

# వదులైన బట్టలు వేసుకుంటే..






చూద్దాం. లూజ్ ప్యాంట్స్.. లూజ్ ప్యాట్స్‌ని కాస్తా టైట్‌గా ఉండే టాప్స్, ఫన్నీ షర్ట్స్, క్రాప్ టాప్‌తో మ్యాచ్ చెయొచ్చు. అదే విధంగా.. లూజ్‌గా ఉన్న ప్యాట్స్ వేసుకున్నప్పుడు వాటిపైకి షూస్ వేసుకుంటే మంచి లుక్ వస్తుంది.

కుర్తీ.. మీరు లూజ్‌గా ఉండే కుర్తీలు కూడా వేసుకోవచ్చు. ఈ కుర్తీని స్టైల్ చేసే ముందు మీకు సెట్ అవుతుందో లేదో తెలుసుకోండి. అదే విధంగా, కొన్ని మెటీరియల్స్ కుర్తీలు, కాటన్ కుర్తీలు అందరికీ సెట్ కాకపోవచ్చు. కాబట్టి, కుర్తీని సెలక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బీచ్ లుక్.. లూజ్‌గా ఉన్న డ్రెస్సెస్ మంచి బీచ్ లుక్‌ని కూడా ఇస్తాయి. ఇందుకోసం లూజ్ మ్యాక్సీ డ్రెస్ వేసుకోవచ్చు. పార్టీ లుక్ ఇవ్వడానికి బెల్ట్, బూట్స్‌తో దీనిని పేర్ అప్ చేయొచ్చు. అదే విధంగా, షార్ట్ ప్యాంట్, లూజ్ టీ షర్ట్స్, మినీ టిప్స్, షర్ట్స్ స్టైల్ చేయొచ్చు.

లూజ్ టీ షర్ట్.. లూజ్ టీ షర్ట్ ఎంత కంఫర్ట్‌గా ఉంటుందో అంతే ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తుంది. వదులుగా ఉండే టీ షర్ట్స్ క్యాజువల్ లుక్‌ని ఇస్తుంది. వీటికి మ్యాచింగ్‌గా మీరు చక్కని షార్ట్స్ వేసుకోవచ్చు. బ్యాగీ ప్యాంట్స్‌కి కూడా బానే ఉంటాయి. కార్గో ప్యాంట్స్ కూడా చక్కని ఎలివేషన్‌ని ఇస్తాయి.

లూజ్ షర్ట్.. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోవాలంటే ముందుగా మీకు లూజ్ షర్ట్ ఉండాలి. అయితే, వాటిని మీరు వేసుకునేందుకు లోపలై సరైన ఇన్నర్స్ వేసుకోవాలి. అది మీ బాడీని మొత్తం కవర్ చేయాలి. తర్వాత ఈ షర్ట్‌ని స్కిన్నీ ఫిట్ జీన్స్, స్కర్ట్స్, ప్యాంట్స్‌తో పేర్ అప్ చేయొచ్చు. వీటిని ఎలివేట్ చేయాలంటే మంచి బెల్ట్, బూట్స్ వేసుకోండి. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి కలర్ కాంబినేషన్స్ ఫాలో అవ్వాలి. ఎంచుకున్న డ్రెస్సెస్‌కి సరిపోయే షూ, యాక్సెసరీస్ తీసుకోవాలి. మేకప్ కూడా డీసెంట్‌గా ఉండాలి.

లూజ్ బట్టలతో లాభాలు.. టైట్‌గా ఉండే డ్రెస్సెస్ కంటే లూజ్‌గా ఉండే బట్టలు వేస్తే చర్మ సమస్యలు రావు. చర్మానికి వెంటిలేషన్ అందుతుంది. చెమట ఎక్కువగా రాదు. దీంతో చెమట వాసన రాదు. ఇబ్బంది కూడా ఉండదు.

# పెళ్ళికి ముందు ఈ పనులు చేయాల్సిందే..








పెళ్ళి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఈ ఘట్టం ముందు కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. అవేంటో తెలుసుకోండి.

ప్రతి జీవితంలోనూ ఒకరు తోడుగా ఉండడం చాలా ముఖ్యం. అప్పుడే జీవితం ఆనందమయమవుతుంది. అందుకే ఓ వయసు వచ్చాక తల్లీదండ్రులు పిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తారు. అయితే, పెళ్ళి చేసే ముందు కొన్ని పనులు తప్పకుండా చేయడం మంచిది. అలాంటి పనులతో జీవితాన్ని హ్యాపీగా ఆస్వాదించొచ్చు. అవేంటో తెలుసుకోండి.

సెల్ఫ్ లవ్.. మిమ్మల్ని మీరు ఎంత లవ్ చేసుకుంటారో మీ చుట్టూ ఉన్నవారు కూడా మిమ్మల్ని అంత లవ్ చేస్తారు. కాబట్టి, ఎక్కువగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేలా చూడండి. అడ్వెంచర్స్.. లైఫ్‌లో ప్రతి ఒక్క విషయాన్ని ఆస్వాదించాలి. అందుకోసం మీరు మీ కంఫర్ట్ జోన్‌లోనే వీలైనన్నీ అడ్వెంచర్స్ చేయడం చాలా ముఖ్యం. అందుకే అడ్వెంచర్స్ చేసేయండి. డబ్బు.. అదే విధంగా మ్యారేజ్‌కి ముందు మీకంటూ కొద్దిగా మనీ సేవ్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెల్ఫ్ ఇండిపెండెంట్‌గా ఉండేందుకు జాబ్, బిజినెస్ చేయడం చాలా ముఖ్యం. దీని వల్ల మీకంటూ కాస్తా డబ్బు ఉంటుంది.

సామాజిక సేవ.. వీలైనంత వరకూ కొద్దిగానైనా సాజిక సేవకి టైమ్ కేటాయించండి. దీని కోసం మీరు వాలంటీర్‌గా కూడా పనిచేయొచ్చు. అది ఏ రూపంగా అయినా సరే సామాజిక సేవ చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. టైమ్ స్పెండ్.. అదే విధంగా, స్నేహితులు, బంధువులతో వీలైనంతత వరకూ ఎక్కువ సమయాన్ని గడపండి. వీలైతే మ్యారేజ్ అయ్యాక కూడా ఈ రిలేషన్‌ని కంటిన్యూ చేయండి. దీని వల్ల మీ రిలేషన్ గ్యాప్ రాకుండా ఉంటుంది. ఇష్టపడే పనులు.. అదే విధంగా, మీకు ఇష్టమైన పనులు చేయండి. దీని వల్ల ప్రతి దాన్ని ఆస్వాదించిన వారవుతారు. అదే విధంగా ఏదైనా నేర్చుకోవడానికి ట్రై చేయండి. చాలా కళలు ఉన్నాయి. కొత్త విషయాలు నేర్చుకోండి. ఇవి జీవితంలో ఏదైనా టైమ్‌లో హెల్ప్ అవుతాయి. హెల్త్.. ఈ టైమ్‌లో మీ హెల్త్‌పై కూడా కేర్ తీసుకోండి. మానసిక, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోండి. మంచి హెల్దీ ఫుడ్ తీసుకోండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. హ్యాపీగా నిద్రపోండి. సింగిల్ జర్నీ.. జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం అనేది ప్రతి ఒక్కరూ కూడా ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. దీని వల్ల ఎలాంటి పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొనే శక్తి మీకు అందిస్తాయి. అందుకే కచ్చితంగా ఒంటరిగా ప్రయాణాలు చేసి చూడండి. అదే చాలా వరకూ హ్యాపీనెస్ ఇస్తుంది.

# 2 రోజుల షూట్ కోసం ఇన్ని నెలలు వెయిట్ చేశారా?



పవన్ కళ్యాణ్ హీరోగా 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని పాత్రలో పవన్ కనిపించనున్నారు. రెండు భాగాలుగా ప్లాన్ చేసిన ఈ మూవీ ఫస్ట్ పార్ట్.. 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. దాదాపు ఐదేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న ఈ చిత్రానికి ఎట్టకేలకు విముక్తి లభిస్తోంది.

పవన్ కళ్యాణ్ ఎన్నాళ్ళుగానో ఎదురు చూస్తున్న సినిమా 'హరిహర వీరమల్లు'. దాదాపుగా ఐదేళ్లుగా సెట్స్ మీద ఉన్న ఈ చిత్రానికి ఇద్దరు దర్శకులు వర్క్ చేశారు. అయినా ఫస్ట్ పార్ట్ ని కంప్లీట్ చేయడానికి చాలా ఎక్కువ సమయమే తీసుకున్నారు. కారణాలు ఏవైనా ఈ సినిమా లేట్ అవ్వడంతో ఫ్యాన్స్ సైతం అంచనాలు తగ్గించుకుంటూ వచ్చారు. అయితే ఎట్టకేలకు వీరమల్లుకు మోక్షం కలుగుతోంది. ఫైనల్ గా పవన్ ఈ సినిమా షూటింగులో పాల్గొన్నారు. సోమవారంతో పెండింగ్ వర్క్ ను కంప్లీట్ చేసారు.

'హరిహర వీరమల్లు' సినిమా షూటింగ్ అప్పుడెప్పుడో పూర్తవ్వాల్సింది. పవన్ కళ్యాణ్ ప్రాధాన్యతా క్రమం మారడం, ఆ తర్వాత పాలిటిక్స్ లో బిజీ అవ్వడం, ఎన్నికల్లో గెలిచి డిప్యూటీ సీఎం అవ్వడంతో ఆ సినిమా బాగా ఆలస్యమైంది. అయితే లాస్ట్ ఇయర్ డిసెంబర్ లో ఒక యాక్షన్ సీక్వెన్స్ కోసం పవన్ సెట్స్‌లో అడుగుపెట్టడంతో, షూటింగ్ దాదాపు కంప్లీట్ అయిపోయిందని.. పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతుందని.. మార్చి 27న రిలీజ్ చేస్తామని మేకర్స్ తెలిపారు. అయితే ఏదీ అనుకున్నట్లు జరగలేదు.

తాను కాల్షీట్స్ ఇచ్చానని, కానీ వాళ్లే ఉపయోగించుకోలేకపోయారని డిసెంబర్ నెలాఖరున పవన్ కళ్యాణ్ మీడియాతో స్వయంగా చెప్పారు. 'హరిహర వీరమల్లు' సినిమాకు సంబంధించి ఒక బ్లాక్ షూటింగ్ పెండింగ్ లో ఉంది. వారం రోజులు వర్క్ చేస్తే ఆ సినిమా పూర్తవుతుంది అని తెలిపారు. అప్పట్నుంచి ఆ బ్లాక్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని ఫ్యాన్స్ అందరూ ఎదురు చూస్తున్నారు. నాలుగు నెలలు గడిచిపోయాయి కానీ.. పవన్ షూటింగ్ కి రాలేదు.. ఆ బ్లాక్ షూట్ పూర్తవ్వనూ లేదు. దీంతో మే 9వ తేదీకి సినిమా విడుదల వాయిదా వేశారు. ఇప్పుడు మరో డేట్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. అంతకంటే ముందే పవన్ ఈ సినిమా సెట్స్ లో అడుగుపెట్టేసాడు. అయితే పవన్ కళ్యాణ్ చెప్పినట్లు ఆ కీలకమైన బ్లాక్ ను 7 రోజులు తీయడం లేదు. 2 రోజుల్లోనే పూర్తి చేస్తున్నారు. సోమవారం షూటింగుతో ఈ సినిమాకి ప్యాకప్ చెప్పబోతున్నారు. అంటే పవన్ కేవలం రెండు రోజుల కాల్షీట్స్ కోసం మేకర్స్ నాలుగు నెలలకు పైగానే వెయిట్ చేసారు. ఆయన కోసం వారం రోజులు అనుకున్నది రెండు రోజులకు కుదించారు. ఇదేదే అప్పుడే చేసుకుంటే నిర్మాతలకు చాలా డబ్బులు ఆదా అయ్యేవి.. సమయం వృథా అయ్యేది కాదు. అనుకున్న టైంకి సినిమా థియేటర్లలోకి వచ్చేది. మిగతా సినిమాలకు ఇబ్బంది లేకుండా ఉండేది. ఏపీ ఉపముఖ్యమంత్రి బిజీగా ఉండటంతో చివరకు 2 రోజుల డేట్స్ దొరికాయి. దీంతో గుమ్మడికాయ కొట్టేయడానికి రెడీ అయ్యారు.



# జగదేకవీరుడు అతిలోక సుందరి రీ రిలీజ్..



శ్రీదేవి జంటగా రూపొందిన క్లాసిక్ మూవీ 'జగదేకవీరుడు అతిలోక సుందరి' మరోసారి థియేటర్లలో మాయ చేయనుంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీకి సంబంధించిన ఎన్నో విశేషాలు సోషల్‌మీడియాలో అలరిస్తున్నాయి. ఈ సినిమా రిలీజ్ సమయంలో రూ.6లు ఉన్న టిక్కెట్.. బ్లాక్‌లో ఏకంగా రూ.210లు అమ్ముడుపోయిందట. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ వెల్లడించింది. ఈ క్రేజ్ చూసి ఇప్పటితరం ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. మెగాస్టార్ మూవీ అంటే ఆ మాత్రం ఉండాలి కదా..

మూవీ ఒకటి. మెగాస్టార్ చిరంజీవి అందాల భామ శ్రీదేవి జంటగా నటించిన ఈ సినిమా మే 9, 1990 న విడుదలై ప్రభంజనం సృష్టించింది. మండు వేసవిలో విడుదలైన ఈ సినిమాకి అనూహ్యంగా తుఫాను అడ్డంకిగా మారినా ప్రజలు అవన్నీ లెక్కచేయక థియేటర్లకు క్యూ కట్టడం విశేషం. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు టేకింగ్, అశ్వనీదత్ ప్రొడక్షన్ వాల్యూస్, ఇళయరాజా సంగీతం, శ్రీదేవి అందాలు, చిరంజీవి నటన, ఎ. విన్సెంట్, కె.ఎస్. ప్రకాశ్ సినిమాటోగ్రఫీ.. ఇలా అందరూ ఈ సినిమా అఖండ విజయానికి కారణమయ్యారు. సరిగ్గా 35 ఏళ్ల తర్వాత ఈ సినిమాని రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సినిమా గురించి ఆసక్తికరమైన విశేషాలు పంచుకుంటోంది నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్.

ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు రూ.6లు ఉన్న టిక్కెట్ బ్లాక్‌లో ఏకంగా రూ.210కి అమ్ముడుపోయిందట. ఈ విషయంపై అప్పట్లో పేపర్లో కూడా వార్తలొచ్చాయి. రీ రిలీజ్ సందర్భంగా ఆ విషయాన్ని గుర్తుచేస్తూ వైజయంతి మూవీస్ బ్యానర్ తన ఎక్స్ అకౌంట్లో ఈ విషయాన్ని ప్రస్తావించింది. దీంతో ఇది కాస్తా ఇప్పుడు వైరల్ అవుతోంది. దీనిపై స్పందిస్తోన్న నెటిజన్లు ఈ సినిమా గురించి అప్పటి వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలు, యాడ్స్‌లను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ మూవీకి ఉన్న క్రేజ్ దృష్ట్యా ఇప్పటివరకు రీ రిలీజ్ అయిన సినిమాల కలెక్షన్లు దాటేయొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రాన్ని 2డీతో పాటుగా 3డీలో రీరిలీజ్ చేస్తున్నట్లుగా వైజయంతీ మూవీస్ సంస్థ గతవారం ప్రకటించింది. ఇందులో భాగంగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని ఫార్మాట్ లోకి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియన్ సినిమాలో 3డీ వెర్షన్ లో రీ రిలీజ్ అయ్యే తొలి సినిమా ఇదే కావడం విశేషం. దీని కోసం ఏకంగా రూ. 8 కోట్లు ఖర్చు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. సోషియో ఫాంటసీ సినిమా కావడంతో ఆడియన్స్ కి సరికొత్త విజువల్ ఎక్స్ పీరియన్స్ ను అందించడానికి టీమ్ కష్టపడుతోంది. నిర్మాత అశ్వనీదత్ అల్లుడు, 'కల్కి 2898 ఏడీ' డైరెక్టర్ నాగ్ అశ్విన్ పర్యవేక్షణలో ఈ వర్క్ జరుగుతోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

# సినిమాలకు రిటైర్‌మెంట్...

సాధారణ బస్ కండక్టర్ నుంచి ప్రపంచమంతా కీర్తించే సూపర్‌స్టార్‌గా ఎదగడం వరకు రజినీకాంత్ జీవిత ప్రయాణం అందరికీ ఆదర్శప్రాయం. 1975లో 'అపూర్వ రాగంగల్' మూవీతో సినీరంగ ప్రవేశం చేసిన ఆయన కెరీర్ మొదట్లో చిన్న క్యారెక్టర్లు, విలన్ వేషాలు వేశారు. ఆయన నడిచే స్టైల్, సిగరెట్ తాగడం, కళ్లజోడు తిప్పడం వంటి హావభావాలు ఆయన్ని సూపర్‌స్టార్‌ని చేశాయి. తమిళంతో పాటు హిందీ, తెలుగు, కన్నడ భాషల్లో ఎన్నో సినిమాల్లో నటించాడు.

1995లో వచ్చిన 'బాషా' చిత్రం రజినీ కెరీర్లో గొప్ప మలుపు. 'బాషా ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్లే' అంటూ ఆయన చెప్పిన డైలాగ్ 30 ఏళ్లయినా మార్మోగుతోంది. ఆ తర్వాత వచ్చిన అరుణాచలం, నరసింహ, చంద్రముఖి, ముత్తు, శివాజీ, రోబో చిత్రాలు ఆయన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. వయసు మీద పడుతున్నా ఆయనలోని స్టైల్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. 'జైలర్' మూవీతో రూ.600 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించిన రజినీ గతేడాది 'వేట్టయాన్'తో అలరించాడు. ప్రస్తుతం ఆయన లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో 'కూలీ' మూవీలో నటిస్తున్నారు. 'జైలర్ 2'లో షూటింగ్ కూడా ప్రస్తుతం కేరళలో జరుగుతోంది.

75 ఏళ్ల వయసులోనూ కుర్రహీరోలకు ధీటుగా



రజినీకాంత్ వరుస ప్రాజెక్టులు లైన్లో పెడుతున్నారు. వయసు మీద పడుతుండటంతో తరుచూ అనారోగ్యానికి గురవుతుండటం ఫ్యాన్స్‌ని కలవరపరుస్తోంది. ఈ క్రమంలోనే సినిమాల నుంచి రజినీకాంత్ రిటైర్ కాబోతున్నారన్న వార్తలు వస్తున్నాయి.తాజాగా ఇదే విషయాన్ని రజినీకాంత్ భార్యని ఓ విలేకరి అడగ్గా... ' మీ ప్రశ్నకు నాకు సమాధానం తెలిస్తే బాగుండేది.. నేనే మీకు చెప్పేదాన్ని' అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో రజినీ రిటైర్‌మెంట్ అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది.

2023లో నెల్సన్ దిలీప్‌కుమార్, రజినీకాంత్ కాంబోలో వచ్చిన 'జైలర్' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా 'జైలర్ 2' తెరకెక్కుతోంది. దీని షూటింగ్ ప్రస్తుతం కేరళలో జరుగుతోంది. ఇందులో నందమూరి బాలకృష్ణ కీలకపాత్రలో కనిపించనున్నారని ప్రచారం జరుగుతుం డగా.. యూనిట్ నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ సినిమా తర్వాత ఆయన మణిరత్నం సినిమాలో నటించనున్నట్లు తెలుస్తోంది.

# బాక్సాఫీసుని అల్లాడిస్తోన్న స్టార్




నాని, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన క్రైమ్ థ్రిల్లర్ ' విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా ?101 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో తొలి రోజు ?21 కోట్లు, రెండో రోజు ?10.5 కోట్లు, మూడో రోజు ?10.4 కోట్లు, నాలుగో రోజు ?9.5 కోట్ల నెట్ వసూలు చేసింది. నానికి ఓవర్సీస్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా 'హిట్ 3' నిలిచింది.

నేచురల్ స్టార్ నాని హీరోగా స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన 'హిట్ 3' మూవీ బాక్సాఫీసుని షేక్ చేస్తోంది. మే 1న రిలీజైన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్‌తోనే కనకవర్షం కురిపిస్తోంది. కేవలం నాలుగు రోజుల్లోనే రూ.101 కోట్లు కలెక్ట్ చేసి సెన్సేషనల్ రికార్డ్ క్రియేట్ చేసింది. 'హిట్ 3' మూవీ తొలిరోజు రూ.43 కోట్లు, రెండో రోజు 19 కోట్లు, శనివారం రూ.19 కోట్లు రాబట్టగా.. ఆదివారం ఏకంగా రూ.22 కోట్లు కొల్లగొట్టి నాని స్టామినాని నిరూపించింది. ఇలా మొత్తం రూ.101 కోట్ల కలెక్షన్లతో నానికి బిగ్గెస్ట్ హిట్ ఇచ్చింది. నానికి ఇది మూడో రూ.100 కోట్ల చిత్రం కావడం విశేషం.

నాని గత చిత్రాల కంటే ఎక్కువగా ఈ చిత్రానికి కష్టపడ్డాడని, షూటింగ్ చేస్తుండగా గాయపడినా వెనక్కి తగ్గకుండా వెంటనే షూటింగులో పాల్గొన్నాడని డైరెక్టర్ శైలేష్ కొలను ఇంటర్వ్యూల్లో చెప్పాడు. నానికి ఇది వరుసగా నాలుగో హిట్టు కావడం విశేషం. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన నాని.. హిట్ 3 విజయంతో డబుల్ హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతున్నాడు. 'హిట్ 3' జోరు మరో వారం రోజులు కొనసాగితే రూ.200 కోట్ల క్లబ్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మూవీ ఇప్పటికే చాలాచోట్ల బ్రేక్ ఈవెన్ అయి లాభాల్లోకి వెళ్లినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సూర్య 'రెట్రో' పూర్తిగా చతికిలబడటంతో నాని సినిమాకి ఎదురేలేకపోయింది.

మొత్తానికి వేసవిలో టాలీవుడ్‌కి నాని ఓ సాలిడ్ హిట్ ఇచ్చాడని సినీ వర్గాలు అంటున్నాయి. అయితే కోస్తాలో కొన్ని చోట్ల ఈ మూవీ నెమ్మదించినట్లు తెలుస్తోంది. ఉత్తరాంధ్రలో బ్రేక్ ఈవెన్‌కు చేరుకోగా ఈస్ట్‌లో వెనకబడినట్లు తెలుస్తోంది. ఇక కృష్ణాలో బ్రేక్ ఈవెన్ కష్టంగా మారనట్లు టాక్. సినిమాలో వయలెన్స్ ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ప్రేక్షకులు ఈ చిత్రాన్ని పట్టించుకోవడం లేదని అంటున్నారు. విజయవాడ లాంటి సెంటర్లో ఆదివారం చాలా షోలు డల్‌గా సాగాయట. అలాగే గుంటూరులోనూ సినిమా రన్ నెమ్మదించినట్లు ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ 'హిట్ 3' లాంగ్ రన్‌లో అదిరిపోయే కలెక్షన్లు రాబట్టి బ్లాక్‌బస్టర్ కావడం పక్కా అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. అయితే మే 9 రాబోయే శ్రీవిష్ణు 'చసింగిల్' కి మంచి టాక్ వస్తే 'హిట్ 3' వసూళ్లపై ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నన్ను యాడ్ చేయట్లేదు



హీరో శ్రీవిష్ణు నటించిన లవ్, కామెడీ ఎంటర్‌టైనర్ 'సింగిల్' మే 9న థియేటర్లకు రాబోతుంది. కార్తీక్ రాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. ఆల్రెడీ ట్రైలర్‌తో హైప్ పెంచిన ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకొని, 2 గంటల 10 నిమిషాల రన్‌టైమ్‌తో రెడీగా ఉంది. ప్రమోషన్లలో బిజీగా ఉన్న శ్రీవిష్ణు, ఇటీవల కొన్ని సంభాషణలపై వివాదం రావడంతో క్షమాపణలు చెప్పారు. సంబంధిత సీన్స్ తొలగించినట్లు ప్రకటించారు. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా, అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ద్వారా సమర్పిస్తున్నారు.

హీరో శ్రీవిష్ణు నటించిన తాజా చిత్రం 'చసింగిల్'. ఫుల్ లెంగ్త్ లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకి కార్తీక్ రాజు డైరెక్టర్. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు, ట్రైలర్ ఈ మూవీపై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. మే 9న రిలీజ్ అయ్యే ఈ మూవీ ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకుంది. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను అలరిస్తుందన్న నమ్మకం ఉందని మేకర్స్ ధీమాగా చెబుతున్నారు. కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా రన్‌టైమ్‌ను 2 గంటల 10 నిమిషాలుగా లాక్ చేశారట.

సినిమా రిలీజ్ దగ్గర పడుతుండటంతో హీరో శ్రీవిష్ణు ప్రమోషన్లలో జోరు పెంచారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. టాలీవుడ్‌లో హీరోలకు ఓ వాట్సాప్ గ్రూప్ ఉండేదని విన్నాను.. కానీ అప్పటికి నేను హీరో కాలేదు' అని చెప్పారు. హీరో అయిపోయారు కదా ఇప్పుడు యాడ్ చేయలేదా? అని యాంకర్ అడగ్గా నాకు తెలీదండి... దాని గురించి పట్టించుకోలేదు కూడా.. అని సమాధానమిచ్చారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ఈశ్వర్ సినిమా నుంచి ఆయనకు తాను డై హార్ట్ ఫ్యాన్ అని చెప్పారు. ఇటీవల రిలీజ్ చేసిన 'సింగిల్' ట్రైలర్‌లో కొన్ని సంభాషణలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దీంతో శ్రీవిష్ణు కన్నప్ప టీమ్‌కి క్షమాపణలు చెప్పారు. సంబంధిత సీన్స్ తొలగించాలని.. అవి సినిమాలో ఉండవని అన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే క్షమాపణలు చెబుతున్నానని.. ఇకపై ఇలాంటివి జగరకుండా జాగ్రత్తలు తీసుకుంటానని చెప్పారు.

'సామజవరగమన' సినిమాతో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్ అందుకున్న వర్సటైల్ హీరో శ్రీ విష్ణు.. గతేడాది 'ఓం భీమ్ బుష్', 'స్వాగ్' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. వాటిల్లో ఒక సినిమా పర్వాలేదనిపించుకోగా, ఇంకో చిత్రం నిరాశ పరిచింది. ఇప్పుడు 'చసింగిల్' అనే సినిమాతో అలరించడానికి రెడీ అవుతున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

# ప్రాణాలతో తిరిగొస్తామో లేదో తెలియదు..

"పూర్వం చైనా నుంచి యూరప్ వరకూ ఒక కనెక్టింగ్ రూట్ ఉండేది.. దాని పేరే సిల్క్ రూట్. అప్పట్లో చైనా సిల్క్ కి యూరప్ లో విపరీతమైన డిమాండ్ ఉండేది. సిల్క్ బిజినెస్ కోసం మొదలైన ట్రేడ్ రూట్ ఇది. హాన్ డైనాస్టీ సమయంలో చైనా సెంట్రల్ ఆసియాతో బిజినెస్ చేయడం మొదలుపెట్టింది. 36 దేశాలను కలిపే దారి పొడవు 6 వేల 400 కిలో మీటర్లు. చైనా, మంగోలియా, ఇండియా, పాకిస్థాన్, ఇరాన్, ఇరాక్, ఈజిప్ట్, ఇటలీ.. ఇలా అన్ని దేశాలు కనెక్ట్ అయ్యుంటాయి. అయితే ఈ రూట్‌లో వెళ్తే తిరిగి ప్రాణాలతో వస్తామో లేదో ఎవరికీ తెలియదు. చాలా ప్రమాదకరమైన మార్గం ఇది. ఎందుకంటే గోబీ, తక్లమకన్ ఎడారులు దాటుకుంటూ వెళ్ళాలి. ఇసుక తుఫానుల మధ్య ప్రయాణం చేయాలి. పైగా విపరీతమైన హై టెంపరేచర్స్ ఉండేవి.""ఒంటెలు, గుర్రాలు లేకుండా ఎవరూ ట్రావెల్ చేయలేరు. చైనా నుంచి టర్కీలో ఉన్న అనటోలియాకి చేరాలంటే ఒక సంవత్సరం పైనే పట్టేది. ఇందులో సిల్క్ ఒక్కటే కాదు.. ఇండియా నుండి మసాలా, కుంకుమ, దాల్చిన చెక్క, మిరియాలు ఎక్స్పోర్ట్ అయ్యేవి. చైనా నుంచి జేడ్, ఏనుగు దంతాలు.. రోమ్ నుంచి గోల్డ్, సిల్వర్.. యుద్ధాల కోసం మంగోలియా గుర్రాలు.. ఇలా రకరకాల బిజినెస్ లు జరిగేవి.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,